జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి శుక్రవారం 7 ఆగస్టు 2026 సంపుటి : 17 సంచిక :15 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత



రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడం, సురక్షిత రహదారి ప్రయాణాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ట్రాఫిక్ తిరుమలగిరి డివిజన్ ఆధ్వర్యంలో గురువారం బోయిన్‌పల్లి పెన్షన్ లేన్‌లోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో 'అరైవ్ అలైవ్' ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 10వ,11వ, 12వ తరగతులకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రాఫిక్ తిరుమలగిరి డివిజన్ అసిస్టెంట్ ఏసీపీ జి. శంకర్ రాజు విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు.

## తెలంగాణ 2047 లక్ష్యసాధనకు 1500 కోట్ల నిధులు అగ్రి వర్సిటీకి అవసరం




- పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య
- అగ్రి వర్సిటీ దేశంలోనే మొదటి ర్యాంకు లో నిలవాలి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి
- నిరంతర పరిశోధనలతో రైతాంగానికి చేరువ కావాలి
- ఎంపీ ఈటెల రాజేందర్
- ఆహార భద్రతలో స్వయం సమృద్ధి సాధించాలి
- తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు పిఎల్ విశ్వేశ్వరరావు
- రాజేంద్రనగర్ లోని పిజెటిఎయులో ఘనంగా జయశంకర్ జయంతి

## సమత మూర్తి స్ఫూర్తి కేంద్రం సమరసత, సమానత్వ విలువలకు చిరునామా

- శ్రీ రామానుజుల సమానత్వ సందేశం నేటికీ సజీవం
- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ముచ్చింతల్‌లో సమతా మూర్తి స్ఫూర్తి కేంద్ర సందర్శన లో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గవర్నర్ కు శ్రీ రామానుజాచార్యుల వారి జీవిత చరిత్ర పుస్తకాలను బహుకరించిన శ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి



# 'పారాక్వాట్' నిషేధం!



- ప్రతిపాదిత నిషేధంపై కేంద్రం డ్రాఫ్ట్ నోటిఫికేషన్..
- ఈ నెల 13 వరకు ప్రజాభిప్రాయాలకు గడువు
- సత్వర నిషేధానికి వైద్యులు, వ్యవసాయ నిపుణులు, సామాజిక కార్యకర్తల సంపూర్ణ మద్దతు

దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళన రేకెత్తిస్తున్న అత్యంత ప్రమాదకరమైన కలుపు/గడ్డి మందు 'పారాక్వాట్ డైక్లోరైడ్' తయారీ, అమ్మకం, వాడకంపై పూర్తిస్థాయి నిషేధం విధించేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సన్నాహాలు చేస్తోంది. 'క్రిమిసంహారక మందుల చట్టం--1968'లోని సెక్షన్ 27 కింద ఈ మేరకు గత నెల 13న డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. దీనిపై ప్రజలు తమ అభిప్రాయాలను తెలిపే గడువు ఈ నెల 13తో ముగియనుంది. దీంతో, ఈ ప్రతిపాదిత నిషేధాజ్ఞలపై దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది. ఈ ప్రతిపాదిత నిషేధాన్ని ఒక్క రోజు కూడా ఆలస్యం చేయకుండా వెంటనే అమల్లోకి తీసుకురావాలని 'ఆశా--కిసాన్ స్వరాజ్' జాతీయ సహ సమన్వయకర్త కవిత కురుగంటి నేతృత్వంలో 270 మందికి పైగా వైద్య నిపుణులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, సామాజిక కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి గురువారం సంయుక్త వినతిపత్రం సమర్పించారు. వీరిలో తెలంగాణ సహా అనేక రాష్ట్రాల వారున్నారు. పారాక్వాట్ అత్యంత తీవ్రమైన విషపూరిత గడ్డిమందు అని వైద్యులు హెచ్చరిస్తున్నారు. స్వల్ప పరిమాణంలో శరీరంలోకి వెళ్లినా ఇది ఊపిరితిత్తులకు నష్టం కలిగిస్తుంది. మూత్రపిండాల వైఫల్యానికి దారితీస్తుంది. ఈ రసాయన విషప్రభావానికి గురైన వారిలో మరణాల రేటు ఏకంగా 70% వరకు ఉంటోంది. దీనికి ఇప్పటివరకు ఎటువంటి విరుగుడు అందుబాటులో లేదు. రసాయన పరిశ్రమల ఒత్తిళ్లకు తలొగ్గకుండా ప్రభుత్వం పారాక్వాట్‌పై నిషేధ ఉత్తర్వులను తక్షణమే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. క్రిమిసంహారకాల నియంత్రణకు బలమైన 'పెస్టిసైడ్స్ మేనేజ్‌మెంట్ యాక్ట్' తీసుకురావాలని కూడా నిపుణులు డిమాండ్ చేశారు. ఇతర దేశాల్లో నిషేధించిన ప్రమాదకర రసాయనాలను భారత్‌లోనూ స్వయంచాలకంగా నిషేధించాలన్నారు.



# బాలలే భావి భారత నిర్మాతలు

**సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్**
**పాఠశాలలో ఏకరూప దుస్తుల పంపిణీ..**
**జయశంకర్ జయంతి వేడుకలు**

**చేవెళ్ల, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** నేటి బాలలే భావి భారత నిర్మాతలని, చిన్ననాటి నుంచే వారిలో మంచి విలువలు, క్రమశిక్షణ పెంపొందితే సమాజంతో పాటు గ్రామం కూడా అభివృద్ధి చెందుతుందని రావులపల్లి గ్రామ సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్ అన్నారు. గురువారం రావులపల్లి ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలు, అవసరాల పరిష్కారానికి గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో



చదువుకుని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం నిర్వహించిన బాలల సభలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు నైతిక విలువలు, క్రమశిక్షణ ప్రాధాన్యాన్ని వివరించారు. తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను భావితరాలు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ సుమిత్ర, పీఏసీఎస్ ముడిమేల డైరెక్టర్ క్యాసారం నరేందర్, వార్డు సభ్యులు కావలి జ్యోతి, కుమ్మరి గోపాల్, గ్రామ పెద్దలు పట్లోళ్ల నాగిరెడ్డి, గోటూరి విజయ్‌కుమార్ గౌడ్, పల్లె అశోక్, బుర్ల అంజన్‌కుమార్, శ్రీశైలం కుమార్, శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు పాపగారి ఆశీర్వాదం, ఉపాధ్యాయులు మోర లక్ష్మణ్, నర్సింలు, మహిళా సంఘాల ప్రతినిధులు మంజుల, మహేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్త కమల పాల్గొన్నారు.

# ఘనంగా సుష స్వరాజ్ వర్ధంతి నిర్వహించిన కైతాపురం జితేందర్

**శేరిలింగంపల్లి,ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కోసం పార్లమెంట్ లో తెలంగాణ ప్రజల కోసం పోరాటం చేసిన గొప్ప నాయకురాలు సుష్మ స్వరాజ్ అని కైతాపురం జితేందర్ బీజేపీ హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు అన్నారు.హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో,హుడా కాలనీ లో బీజేపీ



జాతీయ సీనియర్నాయకురాలు,మాజీ ముఖ్యమంత్రి, మాజీ కేంద్ర మంత్రి,తెలంగాణ చిన్నమ్మ ,సుష్మా స్వరాజ్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది,ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ..... తెలంగాణ కోసం చావకండి తెలంగాణ చూడడం కోసం బ్రతకండి అని,ఒక తల్లిగా,బాధ్యత కలిగిన రాజకీయ నాయకురాలిగా,స్వరాష్ట్రం కోసం చనిపోతున్న తెలంగాణ విద్యార్థి కిశోరాలకు ధైర్యం కల్పించే విధంగా భరోసా ఇచ్చిన తెలంగాణ చిన్నమ్మ సుష్మా స్వరాజ్ అని కొనియాడారు,ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ కుమార్ సేనాపతి,బీజేపీ సీనియర్ నాయకులు పోరెడ్డి బుచ్చిరెడ్డి,మాజీ కౌన్సిలర్ రమణయ్య, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు రవి గౌడ్,జిల్లా బీజేపీ కౌన్సిలర్ మెంబర్ ఆళ్ల వరప్రసాద్, బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు,కాలనీ వాసులు రామారావు,బీజేపీ నాయకులు శేఖర్ ముదిరాజ్,అశోక్ ముదిరాజ్,రామ్ రెడ్డి , శ్రీకాంత్,లోకేష్,నరేష్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి వేడుకలు

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 06(ప్రజాజ్యోతి)** తెలంగాణ సిద్ధాంతకర్త, జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ 92వ జయంతి వేడుకలు హయత్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో గురువారం మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన విశిష్ట సేవలను, ఉద్యమానికి అందించిన స్ఫూర్తిని స్మరించుకుంటూ వక్తలు కొనియాడారు. సమాజాభివృద్ధికి విద్యే ప్రధాన ఆయుధమని, యువత జయశంకర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మన ఆలోచన సాధనా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి బచ్చిన బోయిన శ్రీనివాస్ యాదవ్, నిమ్మల సత్యం, కార్యదర్శి గుణగంటి చంద్రశేఖర్ గౌడ్, అధికార ప్రతినిధి మంగలి పల్లి శంకర్, ప్రచార కార్యదర్శులు పెద్ద ఊరే బ్రహ్మయ్య, కంపోజ్ నరహరి చారి, దువ్వల శ్రీకాంత్, ఆర్గనైజేషన్ సెక్రటరీ పూస రవి, కార్యదర్శులు శ్రీ గారి కృష్ణయ్య, మారగొని సత్యనారాయణ



గౌడ్, సామ పృధ్వి రాజ్, జాయింట్ సెక్రటరీ మారోజు చారి, కార్యవర్గ సభ్యులు దూదిగామ వీరన్న, బంగారు గడ్డం దశరథ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని--విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం దేశభక్తి, తెలంగాణ ఆత్మగౌరవ భావాలతో ఎంతో ఉత్సాహంగా కొనసాగింది. జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం అనే గీతాన్ని నిర్వాహకులు విద్యార్థులు ముక్తకంఠంతో ఆలపించడం తెలంగాణ పై వారికున్న గౌరవాన్ని ప్రతిబింబించింది.

# మిత్ర హిల్స్ కాలనీలో సొసైటీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా సుధాకర్ రెడ్డి ప్యానల్

**సొసైటీ అధ్యక్షులుగా సుధాకర్ రెడ్డి**

**శేరిలింగంపల్లి, ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):** హైదర్ నగర్ డివిజన్లోని మిత్ర హిల్స్ కాలనీలో జరిగిన సొసైటీ ఎన్నికలలో సుధాకరరెడ్డి,అతని పానెల్ లో ఉన్న 21 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు అని ఆగష్టు 4 వ తేదీన ఎన్నికల అధికారి వెంకటరెడ్డి



ధ్రువీకరించారు.గెలిచిన నూతన కార్యవర్గ సభ్యులకు ఎన్నికల అధికారి గెలుపు ధ్రు వీకరణ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. అధ్యక్షులుగ సుధాకరరెడ్డి,ఉపాధ్యక్షులుగ ప్రశాంత్, హరీష్, ప్రధాన కార్యదర్శిగ కే.రమేష్, కల్చరల్ సెక్రెటరీగ కే.బి.చౌదరి,జాయింట్ సెక్రెటరీ గ ఎస్.వి.రమేష్,సుమన్,కోశాధికారిగా శ్రీనివాస్, జాయింట్ ట్రెజరర్ గ పీ.టి.కుమార్,ఇతర కార్యవర్గ సభ్యులు ఎన్నిక అయ్యారు అని ఎన్నికల అధికారి ధ్రువీకరించడం జరిగింది. నూతన కార్యవర్గ సభ్యులకు కాలనీ వాసులు శుభాకాంక్షలు తెలియజేసారు. నూతన కార్యవర్గ సభ్యులు కాలనీ అభివృద్ధి కార్యక్రమాలకు అన్నివేళలా అందుబాటులో వుంటాము అని కాలనీవాసులకు వారు తెలిపారు.

# వనమహోత్సవంలో మొక్కలు నాటిన జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో

**సీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో**
**వన మహోత్సవ కార్యక్రమం**

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 06(ప్రజాజ్యోతి)** పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని,నాటిన ప్రతి మొక్కను బతికించి భవిష్యత్ తరాలకు పచ్చని ప్రకృతిని అందించాలని ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో పిలుపునిచ్చారు.సీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, మేడ్చల్--మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ యూబీడీ విభాగం సహకారంతో తట్టి అన్నారం ప్రభుత్వ పాఠశాలలో గురువారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్‌బీనగర్ జోనల్ పరిధిలోని ప్రతి విద్యాసంస్థలో విస్తృతంగా మొక్కల నాటే కార్యక్రమాలను చేపట్టాలని, వాటి సంరక్షణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు భాగస్వాములు







కావాలని సూచించారు. మొక్కల పెంపకం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించి కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని కోరారు.అనంతరం నాగోల్ సర్కిల్ డిసి సంపత్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం చాలా ముఖ్యమన్నారు, మొక్కలను నాటి వదిలివేయకుండా వాటి సంరక్షణ బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. సీడ్ స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన ప్లాంటేషన్ డ్రైవ్ సందర్భంగా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ అంశంపై రూపొందించిన చిత్రలేఖనాలను ప్రదర్శించారు.వ్యాసరచన,ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. అనంతరం అబ్దుల్లాపూర్ మెట్టు మండల విద్యాధికారి జగదీశ్వర్ మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించడం సమాజంపై మనకు ఉన్న బాధ్యత అని,పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో విద్యార్థులు ముందుండి స్ఫూర్తిదాయకంగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కొండల్ రెడ్డి,మహిళా సంఘాల ప్రతినిధులు,స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పచ్చదన పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఘన నివాళి

**శేరిలింగంపల్లి,ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా నేడు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా.ఎం.రమేష్ ఐపీఎస్



మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం చేసిన కృషి,ఆయన సిద్ధాంతాలు,ప్రజల పట్ల ఉన్న అంకితభావం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు.ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు

**పాల్గొన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి,ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్... ప్రొఫెసర్ జయశంకర్ సార్ సర్కిల్ (రైల్వే అండర్ బ్రిడ్జి) వద్ద ఘనంగా నివాళులర్పించారు.శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పిఏసీ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ పోషించిన పాత్ర చిరస్మరణీయం.తెలంగాణ బిడ్డల ఆకాంక్షలకు రూపం ఇచ్చిన మహనీయుడు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగించడమే మనందరి కర్తవ్యమని.యువత సార్ బాటలో నడిచి తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్,మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,కే రాంచందర్,వార్డు మెంబర్ శ్రీకళ,సాయన్న,గోవింద్ చారీ,పురం విష్ణువర్ధన్ రెడ్డి, గఫూర్, శ్రీకాంత్ దేవులపల్లి, సత్యనారాయణ,బస్వయ్య,వెంకట్ రాములు, నటరాజ్,రాజేందర్, సాంబయ్య, సుధాకర్, యూ సత్యనారాయణ,సయ్యద్ మీర్ అలీ, కుటుంబరావు,మహేందర్ సింగ్,ప్రభాకర్ యాదవ్, రఘువీర్,సమీర్,మహేష్,సాయి కిరణ్, ప్రదీప్ యాదవ్,దానయ్య,వెంకటయ్య, కే రవి,వినయ్, సాయి, మహిళలు కమారి,రాములమ్మ, ముంతాజ్ బేగం,గౌసియా,లక్ష్మి,సబియా, రాజేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.





# ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం

**మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి**
**మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు**



**చేవెళ్ల ఆగస్టు 06(ప్రజా జ్యోతి):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సేవలు చిరస్మరణీయమని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సమత వెంకట్ రెడ్డి పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ చేసిన విశిష్ట సేవలను, ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమానికి జయశంకర్ అందించిన మేధోపరమైన మార్గదర్శకత్వం భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం "జోహార్ జయశంకర్ సార్", "తెలంగాణ అమరవీరులకు జోహార్" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మహిళా ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో 'అరైవ్ అలైవ్' ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం -- ఏసీపీ జి. శంకర్ రాజు**





**బోయినపల్లి, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడం, సురక్షిత రహదారి ప్రయాణాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ట్రాఫిక్ తిరుమలగిరి డివిజన్ ఆధ్వర్యంలో గురువారం బోయిన్‌పల్లి పెన్షన్ లేన్‌లోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో 'అరైవ్ అలైవ్' ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 10వ,11వ, 12వ తరగతులకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రాఫిక్ తిరుమలగిరి డివిజన్ అసిస్టెంట్ ఏసీపీ జి. శంకర్ రాజు విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఐఎస్ఐ ప్రమాణాల హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీటుబెల్ట్ వినియోగించాలని సూచించారు. వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ ఉపయోగించరాదని, ట్రాఫిక్ సిగ్నల్స్, వేగ పరిమితులు, రహదారి నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని వివరించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, వాటికి సంబంధించిన చట్టపరమైన చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులకు కూడా ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించి సమాజంలో రోడ్డు భద్రతకు దూతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన ప్రశ్నోత్తర కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతకు సంబంధించిన పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుసుమలత, ఎం. రమేష్ (పీజీటీ--ఇంగ్లీష్), చి. వేణుగోపాల్ రావు (పీజీటీ--కంప్యూటర్ సైన్స్), లిబబితా వర్మ (పీజీటీ--కెమిస్ట్రీ)తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొత్తూరులో వైభవంగా ఇందూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తొట్టెల ఊరేగింపు

**పూజలు చేసి ఊరేగింపును ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండ గూడెం సుదర్శన్ గౌడ్**

**డప్పు మొతలతో మారుమోగిన కొత్తూర్ పట్టణం**

**కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఆంజనేయులు గౌడ్ చిందులు**





**కొత్తూర్ ఆగస్టు 06 (ప్రజా జ్యోతి)** డప్పు మొతలతో కొత్తూరు పట్టణంలో తొట్టెల బండి ఊరేగింపు అత్యంత వైభవంగా కొనసాగింది. కొత్తూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇందూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ హాజరై ప్రారంభించారు.ఇందూరి శ్రీనివాస్ ఇంటి నుంచి పోచమ్మ గుడి వరకు తొట్టెల ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ఎవరు కూడా మరువకూడదు అన్నారు. గ్రామదేవతల ఆశీర్వాదంతోనే గ్రామాలు సుఖసంతోషాలు,పాడి పంటలతో బాగుంటాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,ఆంజనేయులు గౌడ్,తుప్పర రమేష్,చిలకమర్రి నరసింహ,యువ నాయకుడు నవీన్ చారి,నాయకులు జగన్ గౌడ్,నరసింహ గౌడ్,కొండ రెడ్డి సుమన్,ఇందూరి శ్రీకాంత్,వెంకటేష్ గౌడ్,చికెన్ రవి,చందు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి

**రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు**




**రాజేంద్రనగర్, ఆగష్టు 06 (ప్రజా జ్యోతి)** ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి అని రాచంద్రనగర్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అన్నారు.తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన సిద్ధాంతపరమైన దిశానిర్దేశం,నిబద్ధత, త్యాగస్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధి, ప్రజాసేవ పట్ల అంకితభావంతో పనిచేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మల్లయ్య, జిహెచ్ఎంసి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రివార్డ్ మేళా

**నిర్వహించి 216 మంది పోలీస్ సిబ్బందిని సత్కరించారు**





**శేరిలింగంపల్లి, ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):**నేరాల నివారణ, నేరాల గుర్తింపు,శాంతిభద్రతల నిర్వహణలో పోలీస్ సిబ్బంది చేసిన అద్భుతమైన సేవలను అభినందించి, ప్రోత్సహించడానికి, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపిఎస్, 06.08.2026న ఉదయం 11:30 గంటలకు గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమిషనరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఒక రివార్డ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం.రమేష్, ఐపిఎస్,టి.అన్నపూర్ణ, ఐపిఎస్, డిసిపి (అడ్మిన్),ఎన్.కోటి రెడ్డి, ఐపిఎస్, డిసిపి, కుత్బుల్లాపూర్ జోన్, రితిరాజ్, ఐపిఎస్,డిసిపి, కూకట్‌పల్లి జోన్,హాజరయ్యారు.ఎ.ముత్యం రెడ్డి,డీసీపీ, క్రైమ్స్/ఈఓడబ్ల్యూ,శోభన్ కుమార్, డీసీపీ, ఎస్ఓటీ, ఏసీఎస్పీ,సైబరాబాద్ సిబ్బంది.ఈ సందర్భంగా,సైబరాబాద్ కమిషనరేట్‌కు చెందిన పీసీల నుండి ఇన్‌స్పెక్టర్ల స్థాయి వరకు ఉన్న మొత్తం 216 మంది నామినేటెడ్ రివార్డీలకు వారి అత్యుత్తమ పనితీరుకు గాను రివార్డులు అందజేశారు. అవార్డు గ్రహీతలలో శేరిలింగంపల్లి జోన్ (ఎల్‌డఓ) నుండి 46 మంది, కూకట్‌పల్లి జోన్ (ఎల్‌డఓ) నుండి 70 మంది,కుత్బుల్లాపూర్ జోన్ (ఎల్‌డఓ) నుండి 32 మంది,స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (ఎస్ఓటీ) నుండి 18 మంది, సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) నుండి 43 మంది,సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ నుండి 7 మంది సిబ్బంది ఉన్నారు.ముఖ్యమైన నేర కేసులను గుర్తించడంలో, నేరాలను నివారించడంలో, శాంతిభద్రతలను కాపాడటంలో వారు చేసిన చిత్తశుద్ధి గల కృషికి గుర్తింపుగా వారిని సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎం. రమేష్,ఐపీఎస్,అవార్డు గ్రహీతలందరినీ అభినందిస్తూ,వారి కృషిని, అంకితభావాన్ని మరియు విధి పట్ల నిబద్ధతను ప్రశంసించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రతి పోలీస్ అధికారి చిత్తశుద్ధితో, వృత్తి నైపుణ్యంతో పనిచేయాలని ఆయన అన్నారు.ఆస్తి సంబంధిత నేరాల నివారణ,గుర్తింపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కమిషనర్ అధికారులందరినీ ఆదేశించారు.కేసులను వేగంగా, విజయవంతంగా ఛేదించడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం,సాంకేతిక దర్యాప్తు పద్ధతులు, సీసీటీవీ విశ్లేషణ, డిజిటల్ సాధనాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ఆయన వారికి సలహా ఇచ్చారు.నేరస్థులు, నేర పద్ధతులు,ఛేదించిన కేసులకు సంబంధించిన సరైన, నవీకరించబడిన డేటాబేస్‌ను నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను కూడా ఆయన నొక్కి చెప్పారు. నేరస్థుల నేర పద్ధతులను అర్థం చేసుకోవడానికి, వారి దర్యాప్తు నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి,వృత్తిపరమైన పరిజ్ఞానాన్ని పెంచుకోవడానికి గతంలో ఛేదించిన కేసులను క్రమం తప్పకుండా అధ్యయనం చేయాలని ఆయన అధికారులకు సలహా ఇచ్చారు.ప్రజా సేవలో తమ అద్భుతమైన పనిని కొనసాగించేలా ప్రోత్సహిస్తూ,వారి అత్యుత్తమ సేవలను గుర్తించి,అర్హులైన పోలీస్ సిబ్బందికి బహుమతులు అందజేయడంతో ఈ కార్యక్రమం ముగిసింది.

# బోయింగ్ బిల్డ్ ప్రోగ్రామ్ విజేతల ప్రకటింపు



**హైదరాబాద్, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి) :** బోయింగ్ ఇండియా 2025-26 బిల్డ్ ప్రోగ్రామ్ విజేతలుగా ఏరోసెర్చ్ టెక్నాలజీస్, ఆల్కామీ కార్బన్, దయాసోల్ ప్రైవేట్ లిమిటెడ్, ఎర్త్‌స్ప్రింట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఓరీజాయ్ మెడ్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్, స్టెల్‌ఎక్స్ డైనమిక్స్, ఎస్‌డబ్ల్యూఆర్‌ఎన్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్లను ప్రకటించింది. విజేతలకు ఒక్కో జట్టుకు రూ.10 లక్షల గ్రాంట్‌తో పాటు బోయింగ్, ఇంక్యుబేటర్ భాగస్వాముల మార్గదర్శకత్వం అందనుందని బోయింగ్ ఇండియా దక్షిణాసియా అధ్యక్షుడు సలీల్ గుప్తే గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిల్డ్ ద్వారా ఇప్పటివరకు ఏడు వేలకు కుపైగా దరఖాస్తులు స్వీకరించి, 35కుపైగా స్టార్టప్‌లకు మద్దతు అందించినట్లు సలీల్ గుప్తే తెలిపారు. యువ ఆవిష్కర్తలకు బిల్డ్ కీలక వేదిక అని స్టేసీ సైర్ పేర్కొన్నారు. కార్యక్రమాన్ని సైన్ - ఐఐటి ముంబై, ఎఫ్ఐటీటీ - ఐఐటి ఢిల్లీ, ఐఐటి గాంధీనగర్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెంటర్, ఐఐటి మద్రాస్ ఇంక్యుబేషన్ సెల్, ఎఫ్ఎస్ఐడీ - ఐఐఎస్‌సి బెంగళూరు, టి-హబ్ హైదరాబాద్, కేఐఐటి భువనేశ్వర్ - టీబీఐ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# కొత్తూరులో ఘనంగా పోచమ్మ బోనాలు



**కొత్తూర్ ఆగస్టు 06 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో గురువారం పోచమ్మ బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి.మహిళలు సంప్రదాయబద్ధంగా బోనం అమ్మవారికి సమర్పరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు మధుసూదన్ గౌడ్, కాలనీవాసులు అర్జునయ్య గౌడ్,నరసింహ ముదిరాజ్, మహిళలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# ఇందిరానగర్‌లో మిగిలిన సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి వినతిపత్రం అందజేసిన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్



**ఉప్పల్,ఆగస్టు6,(ప్రజాజ్యోతి):** హెచ్ఎంటి నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో మిగిలి ఉన్న సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను తక్షణమే చేపట్టాలని కోరుతూ నూతనంగా ఏర్పాటైన ఇందిరానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, ఇందిరానగర్ లోని కుడి వైపున ఉన్న 16 వీధుల్లో ఇప్పటికే నూతన సిమెంట్ రోడ్లు నిర్మించడం జరిగిందని, డ్రైనేజీ సమస్య లను కూడా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో పరిష్కరించారని తెలిపారు.అయితే ఇంకా ఎడమ వైపున ఉన్న వీధి నంబర్లు 2, 3, 4, 5 7తో పాటు, ఇందిరానగర్ ప్రధాన రోడ్డును భాను ఆంటీ ఇంటి వరకు నూతన సిమెంట్ రోడ్డుగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, నెల రోజులలోపు ఈ సిమెంట్ రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే కొత్తగా ఎన్నికైన కాలనీ సభ్యులందరికీ శాలవాలతో ఎమ్మెల్యే సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అలీమ్ భాయ్, చంద్రశేఖర్, మోయిన్ అలీముద్దీన్ అబ్దుల్ జబ్బర్ భాయ్, అవేస్, అమీర్, సాజిద్ ఖాన్ పాటు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ ఇతర కాలనీ ప్రముఖులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలంలిశ్రీ

**ఎస్ఎఫ్ఐ రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు జాజాల తనిష్క్**

**ఇందిరా పార్క్ ధర్నాకు బయలుదేరిన ఎస్ఎఫ్ఐ నాయకులు**




**రాజేంద్రనగర్, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి)** విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని ఎస్ఎఫ్ఐ రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు జూడాల తనిష్క్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాకు రాజేంద్రనగర్ మండలం నుండి పెద్ద ఎత్తున విద్యార్థులు బయలుదేరారు. ఎస్ఎఫ్ఐ రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు జాజాల తనిష్క్, మండల సహాయ కార్యదర్శి సంజయ్ మండల ఉపాధ్యక్షులు అభినవ్ రేవన్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మండలం నుండి విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఇందిరాపార్కు ధర్నాకు బయలుదేరారు. ఈ సందర్భంగా తనిష్క్, సంజయ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని 10,500 కోట్ల స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అలాగే ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడి విపరీతంగా పెరిగిపోయిందని ఈ అన్ని సమస్యలపై ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఇందిరాపార్కు వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తుందని అన్నారు. ఎన్నికల కంటే కాంగ్రెస్ నాయకులు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేస్తామని ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికడతామని అనేక కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడంలేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే విద్యా శాఖ ఉన్న ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించని పక్షంలో ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి**

**కొత్వాల్ కూడ డివిజన్ హుడా కాలనీలో వైభవంగా బోనాల పండుగ వేడుకలు**

**పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి కార్తీక్ రెడ్డి,పార్టీ నాయకులు**



**రాజేంద్రనగర్, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి)** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ జిహెచ్ఎంసి సర్కిల్ కొత్వాల్ గూడ డివిజన్లోని హుడ కాలనీలలో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్ఛార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హుడా కాలనీలో అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూదతెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, భక్తిభావానికి బోనాల పండుగ నిదర్శనం. అమ్మవారి కృపాకటాక్షాలతో రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నాను. కాలనీల్లో ప్రజలు పండుగను ఇంతటి ఉత్సాహంతో, సోదరభావంతో జరుపుకోవడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్వాల్ గూడ డివిజన్ అధ్యక్షుడు కొనమొల శ్రీనివాస్, నాయకులు మంచర్ల మోహన్ రావు, చిలకమర్రి పరంధాములు, పెదిరిపాటి మురళి గౌడ్, గుంటి చరణ్, పవిత్ర సాగర్, శివ గౌడ్, నరేందర్, రాహుల్, శ్రీకాంత్, మహేష్, భాస్కర్, సత్యనారాయణ, భరత్, వేణు, కాలనీవాసులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జోహార్.. ప్రొఫెసర్ జయశంకర్!

**చేవెళ్లలో ఘనంగా జయంతి వేడుకలు**

**విశ్వకర్మ సంఘం, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ఆధ్వర్యంలో నివాళులు**





**చేవెళ్ల ఆగస్టు 06(ప్రజా జ్యోతి):** తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి మేధోబలంగా నిలిచిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా గురువారం చేవెళ్లలో ఘనంగా నివాళులర్పించారు. విశ్వకర్మ సంఘంతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని జయశంకర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చేవెళ్ల విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఒకే వేదికపైకి వచ్చి జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి అందించిన మేధోపరమైన నాయకత్వాన్ని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన కృషి భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సంఘం మండల అధ్యక్షుడు అవుసుల శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాస చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ శంభు లింగా చారి, ఉపాధ్యక్షుడు ఆనంద్ చారి, కోశాధికారి వేణుగోపాల చారి, జిల్లా ఉపాధ్యక్షుడు లింగాచారి, జిల్లా నాయకుడు అవుసుల మాణిక్య చారి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ చారి, సీనియర్ జర్నలిస్ట్ వి. శ్రీనివాస చారి, శేఖర్ చారి, రాజు చారి, కమ్మరి పెంటయ్య చారి, ప్రశాంత్ చారి అనంతచారి, రాజశేఖర్ చారి, కమ్మరి పెంటయ్య చారి, నితిన్ చారి, మొనాచారి తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమత వెంకట్రెడ్డి, కౌన్సిలర్ శైలజారెడ్డి జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయశంకర్ సార్ సేవలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో ఆయన పాత్ర చారిత్రాత్మకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్రెడ్డి, గోనె ప్రతాప్రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, కౌన్సిలర్లు, మద్దెల శ్రీనివాస్, ధవల్గారి గోపాల్ రెడ్డి, పైండ్ల మధుసూదన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోనే శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, నరేందర్ గౌడ్,పార్టీ నాయకులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శంకర్పల్లి చౌరస్తాలోని జయశంకర్ విగ్రహానికి మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ నేతృత్వంలో పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా జయశంకర్ చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్ దూత మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రామా గౌడ్, నత్తి కృష్ణారెడ్డి, కనకమామిడి మల్లారెడ్డి, చాకలి గూడెం పాండు, కడమంచి ఆనంద్ రామకృష్ణారెడ్డి, ఊరడి రాంప్రసాద్, దండు సత్యం, తోట చంద్రశేఖర్, శేరిరాజు, ఉపేందర్, పృథ్వి, మహేందర్, రాజు బొట్టు అనంతరెడ్డి, భాస్కర్ రెడ్డి, బాలు, శివశంకర్, మైపాల్, పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు అనంత్ రెడ్డి, కౌన్సిలర్లు మనిషా అనంత్ రెడ్డి, దయాకర్, కరిక మీనాక్షి సత్యనారాయణ ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. తెలంగాణ సిద్ధాంతాన్ని ప్రజలకు తీసుకెళ్లిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సారు అని ఆయన ఆశయాలైన బంగారు తెలంగాణ సాధన్య మా లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు గౌడ్, కుంచం శ్రీనివాస్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పత్తి సత్యనారాయణ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి అశోక్ శ్రీనివాస్, పిసరి శ్రీకాంత్ రెడ్డి, కరికే రవీందర్, బండారి శేఖర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మైపాల్ రెడ్డి, జయసింహారెడ్డి, గణేష్ దామోదర్ మహేశ్వర్ రెడ్డి, యాదయ్య నాగేశ్, శ్రీనివాస్ పాల్గొని జయశంకర్ సార్కు ఘనంగా నివాళులర్పించారు.

# తల్లిపాలు పిల్లలకు అమృతంతో సమానం

**ఐసిడిఎస్ సూపర్వైజర్లు కోమలి, పద్మజ**

**మైలార్దేవుపల్లి దాసరి బస్తి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్వైజర్లు కోమలి, పద్మజ**



**రాజేంద్రనగర్, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి)** తల్లిపాలు పిల్లలకు అమృతంతో సమానం అని ఐసిడిఎస్ సూపర్వైజర్లు కోమలి, పద్మజ లు పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి దాసరి బస్తి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు,ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సూపర్వైజర్లు కోమలి, పద్మజ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తల్లులకు అవగాహన కల్పించేందుకు టీచర్లు పళ్ళు, కూరగాయలు, పప్పులు, ఔషధాలతో వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ పుట్టిన వెంటనే మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం ద్వారా శిశువుకు బలమైన ఆరోగ్య పునాది పడుతుంది అని తెలిపారు. పుట్టినప్పటి నుండి 6 నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే సరిపోతాయి. వేరే ఆహారం, నీరు కూడా అవసరం లేదని, తల్లిపాలలోనే శిశువుకు కావాల్సిన అన్ని పోషకాలు, విటమిన్లు, ఖనిజ లవణాలు మరియు రోగనిరోధక శక్తి ఉంటుంది అని వివరించారు.తల్లిపాలు తాగే పిల్లల్లో అంటువ్యాధులు, పోషకాహార లోపం, జీర్ణ సమస్యలు చాలా తక్కువగా ఉంటాయని, మానసిక మరియు శారీరక ఎదుగుదల అద్భుతంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు.
ప్రసవం తర్వాత తల్లి కూడా సమతుల్య పోషకాహారం తీసుకుంటూ, వైద్యుల సూచనలు పాటిస్తూ క్రమం తప్పకుండా బిడ్డకు పాలు ఇవ్వాలని సూచించారు.అప్పుడే తల్లి-బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారు అని తెలిపారు.ప్రతి తల్లి తన బిడ్డకు కనీసం 2 సంవత్సరాల వరకు తల్లిపాలు అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి (దాసర బస్తి ) అంగన్వాడి స్కూల్ టీచర్ టి.సుమిత్ర, టి.అనిత, కె.వకుల, వై.సబిత, మాధవి, సీత, అనిత, సాయి ప్రసన్న సుజాతతో పాటు పెద్ద సంఖ్యలో గర్భిణీలు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 7 నేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న ప్రిన్సిపల్ రాధిక**




**ఇబ్రహీంపట్నం ఆగస్టు 6 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నంలో జాబ్ మేళాను ఆగస్టు 7వ తేదీన ఎస్ కె ఎస్ ఎస్ ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్. రాధిక ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ పాసైన అభ్యర్థులకు వారి వారి అర్హతల మేరకు ఉద్యోగాలు లభిస్తాయని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ జాబ్ మేళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం నూతన భవనం నల్ల కంచె, వినోబా నగర్ లో ఆగస్టు 7 (నేడు) ఉదయం 11 గంటలకు నిర్వహించబడును. హాజరయ్యే అభ్యర్థులు తమ ఎస్ ఎస్ సి, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్స్ జిరాక్స్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ వివరాలకు సంబంధించిన పత్రాలను తమ వెంట తెచ్చుకోగలరు. జాబ్ మేళాతో పరిసర ప్రాంతాల్లోని నిరుద్యోగ అభ్యర్థులకు ఒక మంచి అవకాశం అని అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగాలు పొందాలని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

# సాయి ప్రియా నగర్ పార్కుల కబ్జాల తొలగింపు కు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పార్కుల ఆక్రమణలు తొలగించి సుందరీకరణ చేపట్టాలి**

**ప్రజలకు ఆహ్లాదకరమైన పార్కులు అందించాలి -- అధికారులకు తుంగతుర్తి రవి విజ్ఞప్తి**



**ఉప్పల్,ఆగస్టు6,(ప్రజాజ్యోతి)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ను మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి కలిసి సాయి ప్రియా నగర్లోని పార్కులపై జరుగుతున్న కబ్జాలను వెంటనే తొలగించి, మున్సిపల్ నిధులతో పార్కులను సుందరీకరించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని కోరారు. పార్కులను పరిరక్షించి చిన్నారులు, మహిళలు, వృద్ధులు వినియోగించుకునేలా అభివృద్ధి చేయాలని,ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని తుంగతుర్తి రవి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో సుదర్శన్ రెడ్డి, నాగరాజు, సాయిరాం గౌడ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేర్ వాస్క్యులర్ క్యాంప్‌లో 300 మందికి ఉచిత పరీక్షలు



**హైదరాబాద్, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి)** : జాతీయ వాస్క్యులర్ డే సందర్భంగా కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్ నిర్వహించిన ఉచిత వాస్క్యులర్ హెల్త్ క్యాంప్‌లో 300 మందికి పరీక్షలు నిర్వహించినట్లు హాస్పిటల్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అభినవ్ జోషి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రముఖ వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ పి.సి.గుప్తా(క్లినికల్ డైరెక్టర్, హెచ్ఓడీ--వాస్క్యులర్, ఎండోవాస్క్యులర్ సర్జరీ) ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో 70 మందిలో వెరికోస్ వెయిన్స్, 50 మందిలో పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ అనుమానిత లక్షణాలు, 20 మందిలో డయాబెటిక్ ఫుట్ సమస్యలు గుర్తించినట్లు చెప్పారు. 20 మందికి అధునాతన పరీక్షలు, ఐదుగురికి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించినట్లు తెలిపారు. వాస్క్యులర్ వ్యాధులపై అవగాహన, ముందస్తు పరీక్షల ప్రాముఖ్యతను డాక్టర్ పి.సి.గుప్తా వివరించారని తెలిపారు.

# ఎల్బీనగర్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రొ. జయశంకర్ సార్ జయంతి వేడుకలు

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 06(ప్రజాజ్యోతి)** ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు ఆందోజు శ్రీనివాస చారి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ 92వ జయంతి వేడుకలు ఎల్బీనగర్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఎల్బీనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా



నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన విశిష్ట సేవలను ఉద్యమానికి అందించిన స్ఫూర్తిని స్మరించుకుంటూ ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ చారి, విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి, ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం గౌరవాధ్యక్షులు ఆందోజు సత్యం చారి, పులిగిల్ల శ్రీనివాస చారి, పగిడోజు వెంకటేశ్వర చారి, ఆందోజు దయానంద చారి, నియోజకవర్గం గౌరవాధ్యక్షులు నాగోజు రామాచారి, పర్వతం శ్రీనివాసచారి, వేణుగోపాల్ చారి, నరసింహ చారి,సాల్వా చారి, వెలకుర్తి చంద్రశేఖర ఆచారి, పడకంటి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# భార్యపై దాడికి యత్నం.. భర్తపై కేసు

**మద్యం మత్తులో ఇంటికెళ్లి గొడవ.. బంగారం కోసం వేధింపుల ఆరోపణ**

**చేవెళ్ల, ఆగస్టు 06(ప్రజా జ్యోతి):** మద్యం మత్తులో భార్య పుట్టింటికి వెళ్లి గొడవ సృష్టించి, ఆమెపై దాడికి యత్నించిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..మొయినాబాద్ మండలం పెద్ద మంగళారం గ్రామానికి చెందిన నక్కలపల్లి నిరోషా (23)కు 2020లో కరికే సుమన్‌తో వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు.కొంతకాలం దాంపత్య జీవితం సజావుగా సాగినా, అనంతరం భర్త మద్యానికి బానిసై తరచూ మద్యం సేవిస్తూ వేధింపులకు పాల్పడటంతో పాటు పుట్టింటి నుంచి బంగారం తీసుకురావాలని ఒత్తిడి చేసేవాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. దీంతో ఆమె ఇద్దరు పిల్లలతో కలిసి తల్లి ఇంటికి వెళ్లి నివసిస్తోంది. ఈ నెల 4వ తేదీ రాత్రి సుమారు 9 గంటల సమయంలో కరికే సుమన్ మద్యం మత్తులో భార్య తల్లి ఇంటికి వెళ్లి పిల్లలను తన వెంట పంపించాలని కోరాడు. ఈ క్రమంలో భార్యతో వాగ్వాదానికి దిగి ఆమెపై దాడి చేయడానికి యత్నించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జన్మదినాన సేవా కార్యక్రమాలతో ప్రజల్లోకి ఎమ్మెల్యే శ్రీగణేష్

**. దివ్యాంగులకు కుట్టు మిషన్లు -- మెగా హెల్త్ క్యాంప్ -- అన్నదానం -- క్రికెట్ కిట్ల పంపిణీ -- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**







**బోయిన్‌పల్లి, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్ తన జన్మదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ వ్యాప్తంగా పలు సామాజిక, సేవా, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల ప్రశంసలు అందుకున్నారు. రోజంతా దేవాలయాల సందర్శన, సేవా కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటూ బిజీగా



గడిపారు. గురువారం ఉదయం తన నివాసంలో దివ్యాంగులకు కుట్టు మిషన్లు పంపిణీ చేసి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్, అనంతరం తుకారాం గేట్‌లోని శ్రీ సాయిబాబా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు తీసుకుని ఆలయ ప్రాంగణంలో మొక్కను నాటారు.అనంతరం అడ్డగుట్ట డివిజన్‌లో ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పేదలకు ఉచిత కంటి పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మందులు మరియు కళ్లద్దాలను పంపిణీ చేశారు.తదుపరి మారేడుపల్లిలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో ముచ్చటించారు. పాఠశాల పరిస్థితులను తెలుసుకుని, పాఠశాల ఆవరణలో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు తన వంతు బాధ్యతను చాటారు.బోయిన్‌పల్లి ఎయిర్‌పోర్ట్ రోడ్‌లోని మౌంట్ కార్మెల్ చర్చ్ ఆర్చ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శ్రీగణేష్ శంకుస్థాపన చేశారు. అనంతరం కార్ఖానాలో ఆర్‌కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో, అలాగే పిక్కెట్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.మధ్యాహ్నం మారేడుపల్లిలోని షెనాయ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆలయాల అర్చకులు, పూజారులను ఘనంగా సత్కరించి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. స్థానిక యువతను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఉచితంగా క్రికెట్ కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, "కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే నా లక్ష్యం. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తాను" అని తెలిపారు.ఈ కార్యక్రమాలన్నింటిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళా శక్తికి సుష్మా స్వరాజ్ ప్రతీక

**మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి**

**చేవెళ్లలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు**

**చేవెళ్ల, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** మహిళా సాధికారతకు ప్రతీకగా, ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన గొప్ప నాయకురాలు సుష్మా స్వరాజ్ అని బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి అన్నారు. మాజీ విదేశాంగ మంత్రి, పద్మ విభూషణ్ సుష్మా స్వరాజ్ జయంతి సందర్భంగా గురువారం చేవెళ్లలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన




కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి బిజెపి నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనంత్ రెడ్డి మాట్లాడుతూ.. భారత రాజకీయాల్లో సుష్మా స్వరాజ్ చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. విదేశాంగ మంత్రిగా విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొన్న భారతీయులకు ఆపద్బాంధవిగా నిలిచి విశేష సేవలు అందించారని కొనియాడారు. ఆమె జీవితం, సేవలు నేటి యువతకు, మహిళలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. సుష్మా స్వరాజ్ ఆశయాలను ప్రతి కార్యకర్త ఆచరణలో పెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఆంజనేయులు గౌడ్, కుంచం శ్రీనివాస్, కౌన్సిలర్లు మనిషా అనంత్ రెడ్డి, కరికే మీనాక్షి సత్యనారాయణ, పెద్దోళ్ల దయాకర్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పత్తి సత్యనారాయణ, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి అశోక్, చీర శ్రీనివాస్, పీసరి శ్రీకాంత్, కరికే రవీందర్, బండారి శేఖర్‌రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మహిపాల్ రెడ్డి, జయసింహ రెడ్డి, గణేష్, దామోదర్, మహేశ్వర్ రెడ్డి, యాదయ్య, నాగేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వన్ వార్డ్ ఎవరీ డే నల్లగండ్ల వార్డులో పౌర సమస్యలను సమీక్షించిన కమిషనర్

**వన్ వర్డ్ ఎవరీ డే కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ సీఎంసి కమిషనర్ సృజన ఐఏఎస్**







**శేరిలింగంపల్లి,ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):**వన్ వార్డ్ ఎవరీ డే కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సమక్షంలో, సెరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్,డిప్యూటీ కమిషనర్,సంబంధిత శాఖల అధికారులు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి నల్లగండ్ల వార్డులోని గుల్మోహర్ పార్క్ కాలనీని సందర్శించి,స్థానిక ప్రజలతో సమావేశమై పౌర సమస్యలు,అవసరాలను సమీక్షించారు.ఈ సందర్భంగా ప్రజలు ప్రధానంగా స్టార్మ్ వాటర్ డ్రెయిన్లు,డ్రైనేజీ సమస్యలు,వీధి దీపాలు,సీసీ రోడ్లు,పార్కుల అభివృద్ధి,అలాగే హుడా లేఅవుట్ కాలనీలో ఆక్రమణల తొలగింపు వంటి అంశాలను ప్రస్తావించారు.ప్రజలు ప్రస్తావించిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి,ప్రాధాన్యతతో అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.గుర్తించిన పౌర సమస్యలపై శాఖల మధ్య సమన్వయంతో సకాలంలో తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు.సీఎంసీ కమిషనర్ ఎలక్ట్రికల్ ఫీల్డ్ సిబ్బందికి సేఫ్టీ కిట్లను కూడా పంపిణీ చేశారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సమయంలో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచిస్తూ,ఫీల్డ్ సిబ్బంది భద్రత మరియు సంక్షేమానికి సీఎంసీ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.వన్ వార్డ్ ఎవరీ డే కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై,వార్డు స్థాయి పౌర సమస్యలపై ప్రాధాన్యతతో చర్యలు చేపడుతున్నారు.

# లీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**హైదరాబాద్, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి) :** లీ ఫౌండేషన్, చందాపేట అనుపమ గౌడ్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లిలోని అనుపమ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఉచిత ఎముకలు, కీళ్ల ఆరోగ్య వైద్య శిబిరంలో 150 మందికి పైగా ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు లీ ఫౌండేషన్ ట్రస్టీ ఆళ్ళ లీలారాణి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ బోన్ మినరల్ డెన్సిటీ, హిమోగ్లోబిన్, రక్తపోటు, రక్తంలో చక్కెర, బాడీ కంపోజిషన్ తదితర




పరీక్షలు చేసి, వైద్యులు, న్యూట్రిషనిస్టులు ఆరోగ్య సూచనలు అందించడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎముకలు, కీళ్ల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ మేనేజర్ సురేష్, క్యాంప్ కోఆర్డినేటర్లు జయలక్ష్మి, సరోజిని, క్లినికల్ న్యూట్రిషనిస్టులు మాధురి, శివప్రియ, శాంతి, క్లినికల్ ఫార్మాసిస్ట్ యువరాజ్, లీ ఫౌండేషన్ ప్రతినిధులు గౌరవ్, అజిత్, అనుపమ గౌడ్ ట్రస్ట్ అధ్యక్షుడు ఆనంద్ కుమార్, బీఎంశాల స్కూల్ అధ్యక్షుడు దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల ఆశ్రమ పాఠశాలలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు

తలకొండపల్లి,ఆగస్టు 06 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు కటికెల శేఖర్ యాదవ్ కుమారుడు ప్రహర్షిత్ యాదవ్ జన్మదిన వేడుకలను గురువారం తలకొండపల్లి చౌరస్తాలోని ఉప్పల ఆశ్రమ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది.అనంతరం విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటికెల శేఖర్



యాదవ్,ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్,మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య,వార్డు సభ్యుడు ఇట్టామోని వెంకటేష్ యాదవ్,నాయకులు షాజు పాషా,శావుకు రవి,పెరుమాళ్ళ శ్రీనివాస్,కటికెల లింగం యాదవ్,మూడవత్ దీప్లా నాయక్,అశ్వ యాదయ్య,అశ్వ బాలరాజ్,దుగ్గాపురం రవి,ఆశ్రమ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వి జగదీశ్వర్ గౌడ్





**శేరిలింగంపల్లి, ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):** పోచమ్మ దేవి అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని, మన రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని మనసారా కోరుకుంటున్నాను అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.గురువారం హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ బస్తీలోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవి పంచమి 5వ వార్షిక మహోత్సవము సందర్భంగా దేవాలయంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో స్థానిక నాయకులు,ప్రజలతో కలిసి పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్.ఈ కార్యక్రమంలో నాయకులు కనకమామిడి నరేందర్ గౌడ్,శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ గుప్తా,పాండు ముదిరాజ్,దేవ,యలమంచి ఉదయ్ కిరణ్,హేమంత్ గౌడ్,బస్తీ అధ్యక్షులు కేశవ్,నాయకులు, శోభన్,గోపాల్,యాదగిరి, సీతారాం,రాజు ,నరేందర్, వినోద్ కుమార్,సాయినాథ్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు..

# మంగళ, శుక్రవారాలు 'డ్రై డే' పాటించాలి

**దోమల నివారణకు ప్రజల సహకారం అవసరం**

**మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి**

**చేవెళ్ల, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):** డెంగ్యూ, మలేరియా తదితర సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు చేవెళ్ల పురపాలక సంఘం పరిధిలో ప్రతి మంగళవారం, శుక్రవారం 'డ్రై డే' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి తెలిపారు. దోమల ఉత్పత్తిని నివారించడంలో ప్రజల భాగస్వామ్యమే కీలకమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం వారంలో రెండు రోజులు కనీసం పది నిమిషాలు కేటాయించి ఇళ్లు,



కార్యాలయాలు, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా పరిశీలించాలని సూచించారు. కూలర్లు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పూల కుండీలు, ఖాళీ డబ్బాలు తదితర వాటిలో నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నీటి ట్యాంకులకు తప్పనిసరిగా మూతలు ఏర్పాటు చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తొలగించాలని, దోమల లార్వా కనిపిస్తే వెంటనే మున్సిపల్ సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. జ్వరం, తలనొప్పి, ఒంటినొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సంప్రదించాలని కోరారు. "ప్రతి మంగళవారం.. ప్రతి శుక్రవారం.. డ్రై డే పాటిద్దాం.. డెంగ్యూ, మలేరియా వంటి దోమల వ్యాధులను నివారిద్దాం" అని కమిషనర్ బి. యాదగిరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కొత్తూరు మున్సిపాలిటీలో ఘనంగా పోచమ్మ బోనాలు

**అమ్మవారికి బోనాలు సమర్పరించి మొక్కులు తీర్చుకున్న మహిళలు**



**కొత్తూర్ ఆగస్టు 06 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీలో గురువారం పోచమ్మ బోనాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో చిన్నారులు, మహిళలు,గ్రామ పెద్దలు పాల్గొని అమ్మవారికి మొక్కులు సమర్పరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహా గౌడ్, కమ్మరి జనార్దన్ చారి,మాజీ ఎంపీటీసీలు జంగ గళ్ళ కృష్ణయ్య,బ్యాగరి యాదయ్య, నాయకులు శ్రీనివాస్ రెడ్డి,బండి కృష్ణ,ప్రభాకర్ రెడ్డి,రాజు,రవి నాయక్,శివ చారి,శంకర్ రెడ్డి,వడ్ల బాలరాజ్,బండి శ్రావణ్,మేకల రాఘవేందర్ యాదవ్,అనిల్,కొండారెడ్డి సుమన్,రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిపోనున్న పోలవరం-బనకచర్ల పనులు

**హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతిపాదించిన పోలవరం–బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ అనుమతుల ప్రతిపాదనను కేంద్ర పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వెనక్కి పంపింది. ఈ విషయాన్ని కేంద్ర పర్యావరణ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ లిఖితపూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు.కేంద్ర పర్యావరణ శాఖలోని ఎన్విరాన్‌మెంట్ అసెస్‌మెంట్ కమిటీ (ఈఏసీ) నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

# దేవేందర్ నగర్ నాలా అభివృద్ధి, హెచ్ఎంటీ నగర్ పారిశుద్ధ్య నిర్వహణపై సమగ్ర క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించిన ఎంఎంసీ కమిషనర్

స్వచ్ఛ ఆటో క్యూ ఆర్ కోడ్, ఎఫ్ ఆర్ ఎస్ హాజరు విధానంపై క్షేత్రస్థాయి తనిఖీ
హెచ్ఎంటి నగర్, ఎర్రకుంట చెరువుల వద్ద యాంటీ లార్వా ( ఏ ఎల్ ఓ ) చర్యల సమీక్ష
ప్రసాద్ ఆసుపత్రి నుంచి రహదారిపై మురుగునీటి విడుదలపై తక్షణ చర్యలకు ఆదేశం
దేవేందర్ నగర్ నాలా అభివృద్ధికి బహుళ శాఖల సమన్వయంతో కార్యాచరణ
అక్రమ సిఅండి వ్యర్థాల డంపింగ్, ఆక్రమణలు, అక్రమ పార్కింగ్‌పై కఠిన చర్యలు
నాలా వెంబడి హరితీకరణ, ఫెన్సింగ్, డీ-సిల్టింగ్ పనులను వేగవంతం చేయాలని సూచన



ఉప్పల్,ఆగస్టు6,(ప్రజాజ్యోతి): మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీ టి. వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్ పలు ప్రాంతాల్లో విస్తృత క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, హరితీకరణ, నాలా అభివృద్ధి, రహదారుల నిర్వహణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ తదితర అంశాలపై సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. హెచ్ఎంటి నగర్‌లో స్వచ్ఛ ఆటోల క్యూ ఆర్ కోడ్ ఆధారిత హాజరు నమోదు విధానంతో పాటు పారిశుద్ధ్య కార్మికుల ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ ( ఎఫ్ ఆర్ ఎస్ ) హాజరు నమోదును పరిశీలించిన కమిషనర్, హాజరు విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, ఇంటింటి చెత్త సేకరణ సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం హెచ్ఎంటి హెచ్ఎంటి నగర్ చెరువు ఎర్రకుంట చెరువు వద్ద చేపడుతున్న యాంటీ లార్వా ఆపరేషన్స్ ( ఏ ఎల్ ఓ ) ను సమీక్షించి, దోమల ఉత్పత్తి కేంద్రాలను పూర్తిగా నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. దుర్గానగర్‌లోని ప్రసాద్ ఆసుపత్రి సమీప ప్రాంతాన్ని పరిశీలించిన కమిషనర్, ఆసుపత్రి నుంచి మురుగునీటిని ప్రధాన రహదారిపై అక్రమంగా విడుదల చేస్తున్న విషయాన్ని గుర్తించి, దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఐ ఎ ఎల్ ఎ కమిషనర్‌ను ఆదేశించారు. అలాగే ఆ ప్రాంతంలోని గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ (జీవీపీ )ని పూర్తిగా నిర్మూలించాలని సూచించారు.ఎసింగం చెరువు తండాలో అర్బన్ బయోడైవర్సిటీ ( యు బి డి ) ఆధ్వర్యంలో చేపట్టనున్న వన మహోత్సవం కార్యక్రమాలను సమీక్షించిన కమిషనర్, ఎండిపోయిన పాత చెట్లను తొలగించి వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటుతూ విస్తృతంగా పచ్చదనాన్ని పెంపొందించాలని అధికారులకు ఆదేశించారు. బండబావి ఎదురుగా ఉన్న నర్సరీని సందర్శించిన కమిషనర్, మొక్కల పెంపకం, నిర్వహణ, నాణ్యతను పరిశీలించి కార్పొరేషన్ పరిధిలో చేపట్టే హరిత కార్యక్రమాలకు అవసరమైన నాణ్యమైన మొక్కలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హబ్సిగూడ--తార్నాక ప్రధాన రహదారిలో పిల్లర్ నంబర్లు 1007, 1008 సమీపంలో జెట్ ప్యాచర్ యంత్రంతో చేపడుతున్న బీటీ ప్యాచ్ మరమ్మతు పనులను పరిశీలించిన కమిషనర్, వర్షాకాలంలో రహదారులు గుంతలు లేకుండా ఉండేలా మరమ్మతు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం దేవేందర్ నగర్ నాలా ప్రైవేను పరిశీలించిన కమిషనర్, నాలా అభివృద్ధికి సంబంధించిన అన్ని శాఖలకు సమగ్ర కార్యాచరణను నిర్దేశించారు. పారిశుద్ధ్య విభాగానికి నాలా వెంబడి పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించడం, నిర్మాణ ఆ కూల్చివేత వ్యర్థాలను (సి అండ్ డి వేస్ట్ ) వెంటనే తరలించడం, అక్రమంగా వ్యర్థాలు పారబోసే వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, అడ్డంకిగా ఉన్న కేబుల్ వైర్లను తొలగించడం, అవసరమైన యంత్రాలు, వాహనాలతో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ విభాగానికి అంబర్‌పేట్ ఎస్‌టీపీ--ఉప్పల్ సరిహద్దులో స్వాగత ద్వారం ఏర్పాటు చేయడం, నాలా డీ-సిల్టింగ్ పనులను వేగవంతం చేయడం, నాలా వెంబడి ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం, రహదారులపై గుంతలను పూడ్చి ప్యాచ్‌వర్క్ పూర్తి చేయడం, అంబర్‌పేట్ ఎస్‌టీపీ నుంచి నాగోల్ వరకు స్టార్మ్ వాటర్ డ్రైయిన్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి నాలా పరిధిలోని ఆక్రమణలను తొలగించడం, నాలా వెంబడి ఉన్న వాణిజ్య సంస్థలను గుర్తించి వాటి పరిసరాల పరిశుభ్రత నిర్వహణ బాధ్యతను నిర్దేశించాలని ఆదేశించారు. యూబీడీ విభాగానికి సాధ్యమైన ప్రతి ప్రాంతంలో నాలా వెంబడి మొక్కలు నాటడం, పొదలు, అడవి మొక్కలను తొలగించడం, ఫెన్సింగ్‌పై పెరిగిన తీగలను తొలగించి హరిత వాతావరణాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. ట్రాఫిక్ పోలీసులకు నాలా వెంబడి అక్రమంగా పార్కింగ్ చేసిన లేదా యజమాని వివరాలు లేని వాహనాలను వెంటనే టోయింగ్ చేసి తొలగించాలని, ప్రజల రాకపోకలకు ఆటంకం కలగకుండా మొత్తం నాలా డ్రైవ్‌ను అక్రమ పార్కింగ్ రహితంగా మార్చాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, "పరిశుభ్రమైన, సురక్షితమైన, ఆక్రమణల రహిత నాలా పరిసరాలే ప్రజల భద్రతకు, సుస్థిర పట్టణాభివృద్ధికి పునాది" అని పేర్కొంటూ, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యాచరణను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన కొరకు కృషి

బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తిక్ రెడ్డి
కొత్వాల్ గూడ డివిజన్లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు
జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కార్తీక్ రెడ్డి



రాజేంద్రనగర్, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి) ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన కొరకు కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని కొత్వాల్ గూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొనమొల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సర్కిల్ కొత్వాల్ గూడ డివిజన్ ఎయిర్పోర్ట్ కాలనీలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్లో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తిక్ రెడ్డి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎన్నో చోట్ల కెసిఆర్, జయశంకర్ కలిసి ముందుకు నడిచారని గుర్తు చేశారు. జయశంకర్ తెలంగాణ సాధన ద్వారా ఏ అభివృద్ధిని కోరుకున్నారో అలాంటి అభివృద్ధిని ముఖ్యమంత్రిగా పదేళ్లపాటు కేసీఆర్ అందించారని అన్నారు. 2028 తర్వాత తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, అప్పుడు ఆయన ఆశయాలను సంపూర్ణం చేస్తామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, వ్యవసాయం, విద్యుత్, సాగునీటి సమస్యలను తీర్చడానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామని అన్నారు. కెసిఆర్ తో పాటు ఉద్యమానికి వన్నెతెచ్చిన ఆచార్య జయశంకర్ సార్ ఎక్కడ ఉన్నా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు మోహన్ రావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి పరంధాములు,ఉపాధ్యక్షులు మురళి గౌడ్,గుంటి చరణ్,యూత్ అధ్యక్షుడు పవిత్ర సాగర్,శివ గౌడ్, మాడపతి నరేందర్, రాహుల్,శ్రీకాంత్, మహేష్, భాస్కర్, సత్యనారాయణ, భరత్,వేణు,జైకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 42వ రోజుకు చేరిన హిమాయత్ నగర్ పేదల ఇళ్ల స్థలాల పోరాటం

పేదలకు న్యాయం చేయకపోతే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తాం: సీపీఎం హెచ్చరిక
2007లో ఇచ్చిన స్థలాల హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి: అల్లి దేవేందర్
పేదల ఇళ్ల స్థలాల కోసం సీపీఎం అండగా నిలుస్తుంది



మొయినాబాద్ :ఆగస్టు 6( ప్రజా జ్యోతి) మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ పేదలకు 60 గజాల ఇళ్ల స్థలాలు కేటాయించాలని చేపట్టిన నిరవధిక దీక్ష గురువారంతో 42వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మొయినాబాద్ మండల కార్యదర్శి సిహెచ్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో దీక్షా శిబిరాన్ని సందర్శించిన సీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ పోరాటానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2007లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో 290 మంది పేదలకు ఇళ్ల స్థలాల సర్టిఫికెట్లు అందజేసినా, ఇప్పటి వరకు స్థలాలు చూపించకపోవడం రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. పేదల కోసం కేటాయించిన భూములను గుడిమల్కాపూర్ మార్కెట్ యార్డుకు కేటాయించడం అన్యాయమని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య తక్షణమే జోక్యం చేసుకుని ప్రభుత్వంతో చర్చించి పేదలకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. హిమాయత్ నగర్ సర్వే నంబర్ 151లో ప్రభుత్వ భూములపై జరిగిన కబ్జాల విషయంలో రెవెన్యూ అధికారులు, జిల్లా యంత్రాంగం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మొయినాబాద్ మండలంలో కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను రక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని పేర్కొన్నారు. ప్రభావశీలులు ఆక్రమణలను పట్టించుకోకుండా, పేదల ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన భూములను ఇతర అవసరాలకు వినియోగిస్తామని చెప్పడం దురదృష్టకరమని అన్నారు. పేదలకు న్యాయం జరిగే వరకు సీపీఎం పార్టీ వారి పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తుందని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సిహెచ్ ప్రవీణ్ కుమార్, మండల నాయకులు ముంజగల ప్రభుదాస్, హిమాయత్ నగర్ నాలుగు యువజన సంఘాల అధ్యక్షులు కట్టమీద శీను, కుమ్మరి విట్టలయ్య, కరీం, గోపాల్ నాయక్, గ్రామ పెద్దలు, ఇళ్ల స్థలాల లబ్ధిదారులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

శంషాబాద్ జర్నలిస్ట్ నాయకులు
శంషాబాద్ సిఐ సురేందర్ రెడ్డిని కలిసిన శంషాబాద్ జర్నలిస్టు నాయకులు



రాజేంద్రనగర్, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి) జర్నలిస్టుపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శంషాబాద్ జర్నలిస్ట్ నాయకులు డిమాండ్ చేశారు.శంషాబాద్ మండల టి న్యూస్ ఛానల్ రిపోర్టర్ మసూద్ అలీ ఖాన్ పై శంషాబాద్ - నర్కూడ రోడ్డులో బుధవారం రెండు గ్రూప్ ల మధ్య గొడవను కవర్ చేసేందుకు వెళ్లిన క్రమంలో కొందరు వ్యక్తులు ఆయనపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన విషయమై శంషాబాద్ జనరల్ నాయకులు తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేసి కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం శంషాబాద్ పోలీస్ స్టేషన్ లో సిఐ సురేందర్ రెడ్డిని కలిసి ఈ విషయమై నిందితులపై కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని శంషాబాద్ జర్నలిస్ట్ నాయకులు కలసి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన సీఐ సురేందర్ రెడ్డి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి . కృష్ణ గౌడ్, విక్రమ్,సుదర్శన్ గౌడ్, వెంకటయ్య , చంద్ర కుమార్, సంజయ్,అంజిలప్ప , వెంకటేష్, హేమంత్ గౌడ్,శ్రీనివాస్, దేవేందర్,గోపాల్, యాదయ్య మాధవ చారి ,శ్రీను ,శ్రీకాంత్ గౌడ్,ప్రవీణ్ ముస్తఫా అలీ తోపాటు బాధితుడు మసూద్ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలు చిరస్మరణీయం

తెలంగాణ భవన్‌లో విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్



బోయినపల్లి, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త, ఉద్యమ మేధావి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన విగ్రహానికి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ముద్దం నర్సింహ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అహర్నిశలు శ్రమించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కొనియాడారు.తెలంగాణ ఆత్మగౌరవం, స్వాభిమానానికి ఆయన చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.తెలంగాణ ఉద్యమానికి జయశంకర్ సార్ అందించిన సిద్ధాంతపరమైన బలం, యువతకు అందించిన స్ఫూర్తి ఎన్నటికీ మరువలేనిదని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు ప్రతి తెలంగాణ బిడ్డకు మార్గదర్శకంగా నిలుస్తాయని, ఆయన చూపిన బాటలో నడవడమే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయశంకర్ సార్ సేవలను స్మరించుకున్నారు.

# లాల్‌బజార్ రాయల్స్ ఆధ్వర్యంలో ఘనంగా పలారం బండి ఊరేగింపు



బోయిన్ పల్లి,ఆగస్టు 6 (ప్రజా జ్యోతి): ఆషాఢ బోనాల ఉత్సవాల సందర్భంగా లాల్‌బజార్ రాయల్స్ ఆధ్వర్యంలో పలారం బండి ఊరేగింపును ఘనంగా నిర్వహించారు.సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పలారాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలారం బండి ఊరేగింపులో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ ఐక్యతతో, భక్తిశ్రద్ధలతో ఈ ఉత్సవాలను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, లాల్‌బజార్ రాయల్స్ సభ్యులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, యువకులు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌లో అపూర్వమైన అభివృద్ధి ప్రజా ప్రభుత్వానికే ప్రజల జేజేలు

సత్యనగర్ ,లక్ష్మీ శ్రీకాంత్ నగర్ ,రవీందర్ రెడ్డి నగర్, కాలనీలో కొత్త పైప్ లైన్ మంజూరు



ఉప్పల్,ఆగస్ట్ 6,(ప్రజాజ్యోతి): నిన్న వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ "బిగ్ టీవీ నర్సయ్య తాత" పర్యటించగా గత ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందని స్థానిక ప్రజలు ఆయనతో స్పష్టంగా చెప్పారు.కానీ మన ప్రజా ప్రభుత్వం రాగానే, మన యువ నాయకుడు ఆకారపు అరుణ్ పటేల్ గల్లీ గల్లీ తిరిగి 'బస్తీ బాట' నిర్వహించారు. ప్రజలు పడుతున్న డ్రైనేజీ కరెంటు రోడ్ల తీవ్రమైన సమస్యలను నేరుగా తెలుసుకొని, మన నాయకుడు మందముల్ల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన పరమేశ్వర్ రెడ్డి ఉన్నతాధికారులతో మాట్లాడి డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం నూతన రోడ్ల అభివృద్ధి పనులను వేగంగా శాంక్షన్ చేయించారని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు! "ఎన్నడూ జరగని అభివృద్ధి, ఎప్పుడూ రాని నిధులు కేవలం ఈ మూడు సంవత్సరాలలోనే మా ప్రాంతానికి వచ్చాయి. ఇది కేవలం మన ప్రజా ప్రభుత్వం లోనే సాధ్యమైంది" అని ప్రజలు బిగ్ టీవీ నర్సయ్య తాతతో సంతోషంగా పంచుకున్నారు! ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# చార్మినార్ నిర్మాణ గాథలో మైసమ్మ మహిమ... కాలగమనంలో భాగ్యలక్ష్మి మాతగా ఆరాధన

**స్థానిక జానపద విశ్వాసాలు, చారిత్రక స్మృతులు, భక్తి సంప్రదాయాలు కలిసిన హైదరాబాద్ ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీక**

**నాగారం ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపును తీసుకొచ్చిన చార్మినార్ కేవలం ఒక చారిత్రక కట్టడం మాత్రమే కాదు, స్థానికుల విశ్వాసాలు, జానపద సంప్రదాయాలు, ఆధ్యాత్మిక అనుబంధాలకు ప్రతీకగా కూడా నిలిచిందని పాతబస్తీ ప్రాంత ప్రజలు చెబుతుంటారు. స్థానికంగా ప్రచారంలో ఉన్న జానపద కథనాల ప్రకారం, చార్మినార్ నిర్మాణాన్ని ప్రారంభించిన సమయంలో పలుమార్లు నిర్మాణం కూలిపోవడంతో అప్పటి పాలకుడు సుల్తాన్ మహమ్మద్ కులీ కుతుబ్‌షా స్థానిక గ్రామ పెద్దలను సంప్రదించినట్లు చెబుతారు. వారు ఆ ప్రాంతంలో శతాబ్దాలుగా కుమ్మరి సమాజానికి చెందిన ప్రజలు గ్రామదేవతగా మైసమ్మను రాయి స్వరూపంలో పూజించేవారని వివరించినట్లు స్థానిక విశ్వాసం. గ్రామ పెద్దల సూచన మేరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తయ్యాయని జానపద గాథలు వివరిస్తున్నాయి. కాలక్రమేణా చార్మినార్ సమీపంలో వెలసిన ఆ దేవత ఆలయం నేటి భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంగా ప్రసిద్ధి చెందిందని స్థానికులు విశ్వసిస్తారు. ఉత్తర భారత ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు వచ్చిన భక్తులు అమ్మవారిని "భాగ్యలక్ష్మి మాత"గా ఆరాధించడం ప్రారంభించడంతో అదే పేరు విస్తృత ప్రచారం పొందిందని పెద్దలు చెబుతుంటారు. ఈ నేపథ్యంలో మైసమ్మ, భాగ్యలక్ష్మి పేర్లు వేర్వేరుగా ఉన్నప్పటికీ, స్థానిక భక్తుల విశ్వాసంలో ఒకే దైవ స్వరూపంగా భావించే సంప్రదాయం కొనసాగుతోందని పేర్కొంటారు. తెలంగాణ సంస్కృతిలో గ్రామదేవతలకు అత్యంత విశిష్ట స్థానం ఉంది. ప్రతి గ్రామానికీ ఒక గ్రామదేవత ఉండటం ఆనవాయితీ. గ్రామ ప్రజల రక్షణ, పంటల అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం గ్రామదేవతలను భక్తిశ్రద్ధలతో కొలిచే ఆచారం తరతరాలుగా కొనసాగుతోంది. హైదరాబాద్ నగరం ఎంతగా ఆధునిక రూపాన్ని సంతరించుకున్నప్పటికీ, పాతబస్తీలోని మైసమ్మ--భాగ్యలక్ష్మి అమ్మవారి పట్ల ప్రజల విశ్వాసం నేటికీ చెక్కుచెదరలేదు.



తెలంగాణ జానపద సాహిత్యంలో కూడా ఈ విశ్వాసానికి ప్రతిబింబం కనిపిస్తుంది. ప్రజల నోట నేటికీ వినిపించే ప్రసిద్ధ జానపద గేయం--- "సుటుముటు హైదరాబాద్... నట్టనడిమే చార్మినార్... చార్మినార్ కొమ్ము కింద నువ్వు వెలిసినావే బంగారు మైసమ్మ..." --- ఈ ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక అనుబంధాన్ని, అమ్మవారి పట్ల ఉన్న భక్తి భావాన్ని ప్రతిబింబిస్తుంది. చరిత్రకారుల అభిప్రాయాలు, జానపద కథనాలు, స్థానిక విశ్వాసాలు కొన్ని సందర్భాల్లో భిన్నంగా ఉన్నప్పటికీ, హైదరాబాద్ సంస్కృతిలో చార్మినార్‌తో పాటు భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ప్రతి రోజు వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకోవడం ద్వారా తమ ఆధ్యాత్మిక విశ్వాసాన్ని చాటుకుంటున్నారు. ఈ విధంగా చార్మినార్ కేవలం చారిత్రక కట్టడంగా మాత్రమే కాకుండా, భిన్న సంస్కృతులు, జానపద సంప్రదాయాలు, భక్తి విశ్వాసాలు కలిసిన హైదరాబాద్ ఆత్మకు చిరస్థాయి చిహ్నంగా నిలిచింది.

కొండబోయిన నాగరాజు యాదవ్

# బాకారం గ్రామంలో రంగరంగ వైభవంగా బోనాల సంబరాలు

**భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించిన గ్రామస్థులు**

**అమ్మవారి ఆశీస్సులతో గ్రామానికి సుఖశాంతులు కలగాలి**

**బాకారం మాజీ సర్పంచ్ ఎలిగేపల్లి శ్రీనివాస్ యాదవ్**

**మొయినాబాద్ : ఆగస్టు 06( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల పరిధిలోని బాకారం జాగీర్ గ్రామంలో బోనాల పండుగను గ్రామస్థులు అత్యంత భక్తిశ్రద్ధలతో, రంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో అలంకరించుకున్న బోనాలతో అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, మేళతాళాల నడుమ భక్తులు భారీగా పాల్గొని బోనాల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా బాకారం మాజీ సర్పంచ్ ఎలిగేపల్లి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో బోనాల పండుగను నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ గ్రామ ప్రజలపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి మరింత వేగంగా సాగి, రైతులకు మంచి పంటలు పండాలని, యువతకు మంచి భవిష్యత్తు కలగాలని ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించగా, అనంతరం



భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల వేడుకలను విజయవంతం చేశారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ ఉత్సవం గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది.

# రాంపూర్‌లో కొలువుదీరిన ఆలయ నూతన పాలకవర్గం

**ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ పాలకవర్గం ప్రమాణ స్వీకారం..**

**ఆలయ చైర్మన్‌గా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డి**

**పాలకవర్గానికి అభినందనలు తెలిపిన భక్తులు,పలువురు నేతలు...**

**తలకొండపల్లి,ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో 400 ఏండ్లకు పైగా చరిత్ర కలిగి స్వయంభుగా దక్షిణ భాగాన వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన పాలకవర్గం గురువారం ప్రమాణ స్వీకారం చేసి కొలువుదీరింది.ఆలయ ప్రాంగణంలో పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి స్నేహలత,ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ ప్రణీత్‌లు ముఖ్య అతిథులుగా హాజరై పాలకమండలి సభ్యులచే ప్రమాణ స్వీకారం జరిపించారు.అనంతరం సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆలయ కమిటీ చైర్మన్‌గా జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డిని మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అదేవిధంగా ఆలయ కమిటీ డైరెక్టర్లుగా కటికెల జంగయ్య,కాకి జయమ్మ,మాదు ప్రవీణ్ రెడ్డి,సంపంగి బాలరాజు,దానగల్ల వెంకటయ్య,రమేష్‌లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ఎండోమెంట్ అధికారులతో కలిసి నూతన పాలకవర్గం సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు.ఎండోమెంట్ అధికారులు చైర్ పర్సన్ తో పాటు డైరెక్టర్లను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన ఆలయ కమిటీ చైర్మన్ జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...400 ఏండ్ల చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని



ఆయన పేర్కొన్నారు.విడుతల వారీగా ఆలయాన్ని అంగ వైభవంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.పుట్టిన ఊరికి సేవ చేయడానికి ఆలయ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించానని ఆయన కొనియాడారు.రాజకీయాలు పక్కనబెట్టి ఆలయ అభివృద్ధికి నాయకులందరూ సమిష్టిగా కలిసి రావాలని ఆయన కోరారు.

**ఆలయ అభివృద్ధికి ముందుకొచ్చిన దాతలు**

రాంపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం నూతన ఆలయ కమిటీ చైర్మన్ జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డి డైరెక్టర్ల ఆధ్వర్యంలో ఆలయ పరిరక్షణకై సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామానికి చెందిన మిద్దెల నారాయణరెడ్డి తనయుడు ధీరజ్ రెడ్డి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ఆలయంలో భక్తులకు అనుగుణంగా స్టీల్ రాడ్స్ ఏర్పాటు చేస్తానని తలకొండపల్లి మండల రెడ్డి సంఘం అధ్యక్షులు రఘుమా రెడ్డి ముందుకొచ్చి కమిటీ చైర్మన్ కు తెలియజేయడం జరిగింది.అలాగే గ్రామానికి చెందిన మాధు రవీందర్ రెడ్డి యొక్క అల్లుడు రవీందర్ రెడ్డి ఆలయంలో మార్బుల్స్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినట్లు పాలకమండలి సభ్యులు పేర్కొన్నారు.పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవంలో పలువురు నేతలు,భక్తులు,యువకులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపి విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో





నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి,గ్రామ హనుమాన్ దేవాలయ చైర్మన్ మాదు వెంకట్ రెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్లు శ్యామ్ సుందర్ రెడ్డి,శ్రీనివాసచారి,ధరణి శివశంకర్ రెడ్డి,గ్రామ పెద్దలు రామ్ రెడ్డి,కాకి కృష్ణ,చిన్న హరిమోహన్ రెడ్డి,మాధు కృష్ణారెడ్డి,రెడ్డి సంఘం తలకొండపల్లి మండల అధ్యక్షులు రఘుమా రెడ్డి,మిద్దెల ధీరజ్ రెడ్డి,వార్డు సభ్యులు తిక్కల జంగిలి, బరమోని చంద్రకళ సుధాకర్,పబ్బ రమేష్, నాయకులు యొన్నం శ్రావణ్ కుమార్ రెడ్డి,వడ్డె పెంటయ్య, రంగా రెడ్డి,మాదు అశోక్ రెడ్డి,కాకి లక్ష్మయ్య,అవంచా నర్సింహారెడ్డి,రేణు రెడ్డి,మాదు సుదర్శన్ రెడ్డి,తిక్కల కృష్ణ, వెంకటయ్య,కాకి రాములు, నరసింహారెడ్డి, యువకులు కాకి వినోద్,తిక్కల శివ,సంపంగి వెంకటేష్ ,శ్రీకాంత్,రాము, జగదీష్, కుమార్, శివ,గణేష్, వంశీ,కిరణ్,చందు తదితరులున్నారు.

# బిడ్డలకు తల్లిపాలు అమృత తుల్యం



**యాచారం, ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):** తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తాడిపర్తిలో గురువారం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాధాన్యతపై తల్లులకు అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన బిడ్డల ఎదుగుదల, పోషణతోపాటు రోగనిరోధక శక్తిని పెంచేలా తల్లిపాలు దోహదపడతాయని చెప్పారు. బిడ్డలకు తల్లిపాలు అమృతతుల్యం అని చెప్పారు. ముర్రు పాలు బిడ్డలకు వ్యాధి నిరోధక శక్తిని పెంచే టీకాగాను జీర్ణవ్యవస్థను మెరుగుపరిచేలా ఉపయుక్తంగా ఉంటాయన్నారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలు ఉత్తమ ఆహారమని సంపూర్ణ ఆహారమని చెప్పారు. తల్లిపాలు తల్లి, శిశువు మధ్య అనుబంధాన్ని బలోపేతం చేస్తాయని చెప్పారు. డబ్బా పాలు వద్దని తల్లిపాలు ముద్దని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్, సిడిపిఓ వినీతా దేవి, సూపర్వైజర్ తులసి, మహిళా సంఘం అధ్యక్షురాలు వెంకటమ్మ, అంగన్వాడీ టీచర్లు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



**అల్వాల్, ఆగస్టు 6 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త, మలిదశ తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకుడిగా నిలిచిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలను గురువారం అల్వాల్‌లో ఘనంగా నిర్వహించారు. జేఏసీ ఉద్యమకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భారీ రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చాటిచెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కోదండరాం హాజరై ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఉద్యమ స్ఫూర్తిని సజీవంగా ఉంచుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, అల్వాల్ సీఐ ప్రశాంత్, ఎస్సై రాఘవేందర్ రెడ్డి రక్తదానం చేసి సేవాభావాన్ని చాటారు. జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ అల్వాల్ ఆధ్వర్యంలో ఉచిత దంత, కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించగా, లయన్ సత్యనారాయణ, ప్రవీణ్ కర్లే, పర్భన్ కౌర్, లయన్ జయంతి, వీణ, సరస్వతి తదితరులు వైద్య సేవలు అందించారు. అనంతరం ఉద్యమకారులు నిర్వహించిన బతుకమ్మ, పోతురాజుల ధూంధాం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రజల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి, దయాకర్, పుట్నాల కృష్ణ, శోభన్ బాబు, మామిడి నారాయణరెడ్డి, గజ్జల నాగేష్, డాక్టర్ శంకర్రావు, అరుణ్, అనిల్ రాజ్, జైపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మల్లారెడ్డి, కృష్ణారెడ్డి, ఆనంద్, సుకన్య, సావిత్రి తదితర ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయశంకర్ సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.

# ఒక యూనిట్ రక్తం.. ఎన్నో ప్రాణాలకు భరోసా: అల్వాల్ ఎస్‌హెచ్‌వో ప్రశాంత్





**అల్వాల్, ఆగస్టు 6 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతిని పురస్కరించుకుని అల్వాల్ మీ సేవా కేంద్రంలో లయన్స్ క్లబ్, టీఎక్స్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ పోలీస్ స్టేషన్ సీఐ ప్రశాంత్ స్వయంగా రక్తదానం చేసి సేవా స్ఫూర్తిని చాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "రక్తదానం మహాదానం" అని పేర్కొంటూ, ఒక యూనిట్ రక్తం ఎంతోమంది ప్రాణాలను కాపాడగలదని అన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. శిబిరంలో పలువురు స్వచ్ఛంద సేవకులు, స్థానిక యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. సమాజానికి ఉపయోగపడే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని సీఐ ప్రశాంత్ ఆకాంక్షించారు. అలాగే ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన లయన్స్ క్లబ్, టీఎక్స్ హాస్పిటల్స్ ప్రతినిధులు, నిర్వాహకులను ఆయన అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం సామాజిక బాధ్యతను చాటుతూ అందరి ప్రశంసలు అందుకుంది.

# ప్రజల మౌలిక వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి

**అలియాబాద్ మున్సిపాలిటీ ఛైర్పర్సన్ కమఠం శిరీష కృష్ణా రెడ్డి**





**శామీర్ పేట్, ఆగస్టు 6,(ప్రజాజ్యోతి)** ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అలియాబాద్ మున్సిపాలిటీ ఛైర్పర్సన్ కమఠం శిరీష కృష్ణా అన్నారు. గురువారం అలియాబాద్ పురపాలక సంఘం పరిధిలోని 5వ వార్డు లో మున్సిపల్ జనరల్ నిధులు రూ.6.00 లక్షల వ్యయంతో చేపట్టిన నూతన భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....ప్రజల అవసరాలను క్షేత్రస్థాయిలో గుర్తించి, ప్రాధాన్యతా క్రమంలోనే అభివృద్ధి పనులను చేపడుతూ నిధులను ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి చిన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ, మరింత అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ కన్‌రెడ్డి మాలతి మాధవ రెడ్డి, కౌన్సిలర్లు తల్లా స్వప్న రాంప్రసాద్,తలారి మౌనిక బాబు,కైరా గణేష్ , మున్సిపల్ ఏఈఈ సనా షాహీన్, మున్సిపల్ సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కరుణాకర్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు

**షాద్‌నగర్, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి ):** షాద్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు టీ. కరుణాకర్ జన్మదిన వేడుకలు గురువారం షాద్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఉద్యమకారులు, జర్నలిస్టులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీ. కరుణాకర్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఉద్యమంలో, సమాజ సేవలో ఆయన అందించిన సేవలను పలువురు నాయకులు కొనియాడారు. ఆయురారోగ్యాలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందె మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ గిరిజన విభాగం కోఆర్డినేటర్ రఘు నాయక్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి. వెంకట్ రాంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్,



పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, దంగు శ్రీనివాస్ యాదవ్, సోలిపూర్ శ్రీశైలం గౌడ్, జమాల్‌పూర్ చందూలాల్, జేఏసీ నాయకుడు ఎం. జనార్ధన్, టీఎన్‌జీఓ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, టీఎంఆర్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగాపగ జంగయ్య, యువసత్త అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్‌తో పాటు వివిధ రాజకీయ, సామాజిక, ఉద్యోగ, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని కరుణాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# "బద్లావ్ జరూరి హై" మార్పుకావాలి

కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక పాలనను నిరసించండి

ఆగస్టు 6 నుండి 14 వరకు పాదయాత్రలు

సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ గోడపత్రిక విడుదల





**ఉప్పల్,ఆగస్టు6,(ప్రజాజ్యోతి)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ఇందిరా నగర్ కాలనీలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించడం జరిగినది. రచ్చ కిషన్ మాట్లాడటం బోడుప్పల్ సర్కిల్ ఇంద్రానగర్ కాలనీలో పాదయాత్ర తో ప్రతి ఇంటికి వెళ్లి వారు పడుతున్న సమస్యలను తెలుసుకోవడం జరిగినది. కేంద్ర ప్రభుత్వం ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలి,సార్వత్రిక విద్య, ఆరోగ్యం అందుబాటు లోకి తేవాలి,ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించాలి ,మహిళా రిజర్వేషన్ను తక్షణం అమలు చేయాలి, పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి, కార్మికుల హక్కులను పరిరక్షించాలి బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలను పునరుద్ధరించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి దళిత ఆదివాసీలపై అకృత్యాలను, దాడులను నిలిపివేయాలి. నేడు భారతదేశం ఒక కీలకమైన మలుపులో నిలిచి ఉంది. నరేంద్ర మోదీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్న ఈ దశాబ్దం క్రమంగా ఆందోళన, నిరాశ పెరుగుతున్న కష్టాలకు దారితీసింది. ఎన్నికల సందర్భంగా బిజెపి అభివృద్ధి, ఉపాధి, సంక్షేమం, సుపరిపాలన మెరుగైన భవిష్యత్తును అందిస్తామని వాగ్దానం చేసింది. కానీ దానికి బదులుగా, దేశంలో నేడు పెరుగుతున్న నిరుద్యోగం, భరించలేని ద్రవ్యోల్బణం (ధరల పెరుగుదల), విస్తరిస్తున్న అసమానతలు, బలహీనపడిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, కుచించుకుపోతున్న ప్రజాస్వామ్యం మరియు పెరుగుతున్న సామాజిక ఉద్రిక్తతలను ఎదుర్కొంటోంది. అయినప్పటికీ మోదీ ప్రభుత్వం నుండి ఈ ప్రశ్నలకు సమాధానాలు కావాలని కోరినప్పుడల్లా, ఈ చర్చను ఇతర అంశాల వైపులనకు మళ్లిస్తున్నారు. సామాన్య పౌరుల రోజువారీ సమస్యలను పరిష్కరించడానికి బదులుగా, బిజెపి ఆరెస్సెస్ పదేపదే మతపరమైన ధ్రువీకరణ, మానసిక విజ్ఞప్తులు మరియు సృష్టించబడిన వివాదాల వైపు మొగ్గు చూపుతున్నాయి.. జవాబుదారీతనం నుండి తప్పించుకోవడానికి మతాన్ని వాడుకుంటున్నారు. వైఫల్యాలను దాచడానికి ద్వేషాన్ని ప్రోత్సహిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న అసలైన సమస్యల నుండి దృష్టిని మరల్చడానికి విభజనను ప్రోత్సహిస్తున్నారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి సిహెచ్ మాధవి, బీసీ సంఘం జిల్లా నాయకురాలు కే ప్రమీల, బి కే యం యు మండల కార్యదర్శి ఉ అధ్యక్షులు కే మహాలక్ష్మి ఉ భూతం ఐలయ్య సిపిఐ పార్టీ నాయకులు ఇస్తారి, సరిత, వెంకటమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎస్ఆర్ వెంచర్' పేరుతో కోట్ల రూపాయల మోసమా?

కాలువలో పోతాయని తెలిసినా ప్లాట్లు విక్రయించారనే ఆరోపణలు


ఆరేళ్లుగా బాధితుల నిరీక్షణ.. కేసు నమోదు చేసిన మేడ్చల్ పోలీసులు

**మేడ్చల్ ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** సొంత ఇంటి కలను నిజం చేసుకోవాలనే ఆశతో జీవితకాల పొదుపులను కూడబెట్టి ప్లాట్లు కొనుగోలు చేసిన కుటుంబాలు ఇప్పుడు న్యాయం కోసం పోలీస్ స్టేషన్లు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి నెలకొంది. హైదరాబాద్ చింతల్‌కు చెందిన కల్లూరి సుభాష్ రెడ్డి అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి మేడ్చల్ మండలం రావల్‌కోల్ గ్రామానికి అనుబంధమైన గూడెం గడ్డ తండా పరిధిలో "ఎస్ఆర్ వెంచర్" పేరుతో లేఅవుట్ ఏర్పాటు చేసి వందలాది మందికి ప్లాట్లు విక్రయించి మోసం చేశాడని బాధితులు ఆరోపిస్తున్నారు. బాధితుల కథనం ప్రకారం, సంబంధిత అధికారుల నుంచి ఎలాంటి చట్టబద్ధమైన అనుమతులు లేకుండానే వెంచర్ రూపొందించి ప్లాట్ల విక్రయాలు చేపట్టారు. లేఅవుట్‌కు అవసరమైన అనుమతులు, అభివృద్ధి పనులు, చట్టపరమైన క్లియరెన్స్‌లు లేనప్పటికీ, అవన్నీ ఉన్నట్లు నమ్మించి ప్లాట్లు విక్రయించినట్లు వారు ఆరోపిస్తున్నారు.

**కాలువ వస్తుందని తెలిసినా విక్రయాలు?**

2019లో కాళేశ్వరం ప్రాజెక్టు కాలువ కోసం భూముల స్వాధీనంపై ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసినా, 2020లో వేగంగా ప్లాట్ల విక్రయాలు నిర్వహించినట్లు బాధితులు చెబుతున్నారు. కాలువ పరిధిలోకి వెళ్లే భూములనే





సాధారణ ప్రజలకు విక్రయించడం వెనుక ఉద్దేశ్యమేంటని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ వెంచర్‌లో సుమారు 70 మంది ప్లాట్లు కొనుగోలు చేసినట్లు సమాచారం. వారిలో సగానికి పైగా కొనుగోలు చేసిన ప్లాట్లు కాళేశ్వరం కాలువలోకి వెళ్లిపోయాయని బాధితులు వాపోతున్నారు. దీంతో లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిన కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాయని చెబుతున్నారు.

**"ప్రత్యామ్నాయ ప్లాట్లు ఇస్తా" అంటూ ఆర్నెళ్లుగా కాలయాపన**

తమ ప్లాట్లు కాలువలోకి వెళ్లిపోవడంతో వ్యాపారిని ప్రశ్నించగా, అదే ప్రాంతంలో మరో వెంచర్ చేసి ప్రత్యామ్నాయ ప్లాట్లు ఇస్తానని హామీ ఇచ్చినట్లు బాధితులు తెలిపారు. అయితే 2020 నుంచి ఇప్పటివరకు "ఇవాళ... రేపు..." అంటూ కాలయాపన చేస్తూ వస్తున్నాడని ఆరోపించారు. పలుమార్లు సంప్రదించినా హామీలు తప్ప పరిష్కారం లభించలేదని చెప్పారు.

**పోలీస్ స్టేషన్‌కు చేరిన వివాదం**

ఓపిక నశించిన బాధితులు ఇటీవల మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కల్లూరి సుభాష్ రెడ్డిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం. బాధితుల ఫిర్యాదు మేరకు మేడ్చల్ పోలీసులు కల్లూరి సుభాష్ రెడ్డిపై భారతీయ న్యాయ సంహిత లోని సెక్షన్ 318(4), సెక్షన్ 316(2), సెక్షన్ 351(3) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**ఇతర గ్రామాల్లోనూ ఇదే తరహా ఆరోపణలు**

కల్లూరి సుభాష్ రెడ్డి గతంలో లింగాపూర్, మైసిరెడ్డిపల్లి, రావల్‌కోల్ గ్రామాల పరిధిలో కూడా వెంచర్లు ఏర్పాటు చేసి పలువురిని మోసం చేశాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం "ఎస్ఆర్ వెంచర్" పేరుతో ఏర్పాటు చేసిన వెంచర్ ఆనవాళ్లు కూడా కనిపించకుండా పోయాయని వారు చెబుతున్నారు.

**అధికారులు దృష్టి సారించాలంటున్న బాధితులు**

ఈ వ్యవహారంపై రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, రిజిస్ట్రేషన్ శాఖలు, సంబంధిత విచారణ సంస్థలు సమగ్ర దర్యాప్తు చేపట్టి వాస్తవాలను వెలికితీయాలని బాధితులు కోరుతున్నారు. అనుమతులు లేని వెంచర్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు తమకు న్యాయం చేసి, జరిగిన నష్టాన్ని భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు. ఆకర్షణీయమైన ప్రకటనలు, తక్కువ ధరల పేరుతో ప్లాట్లు కొనుగోలు చేసే ముందు సంబంధిత లేఅవుట్ అనుమతులు, భూమి యాజమాన్య పత్రాలు, ప్రభుత్వ ఆమోదాలు, ప్రతిపాదిత రోడ్లు, ప్రాజెక్టులు వంటి అన్ని అంశాలను పూర్తిగా పరిశీలించాలని బాధితులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఒకసారి మోసపోతే జీవితకాల పొదుపులు క్షణాల్లో కరిగిపోతాయని వారు హెచ్చరిస్తున్నారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఎంఎంసీ

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కమిషనర్

తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన విశిష్ట సేవలను స్మరించిన అధికారులు

ప్రజాసేవ, సామాజిక న్యాయం, తెలంగాణ అభివృద్ధి పట్ల ఆయన చూపిన మార్గదర్శకత్వానికి నివాళిఎంఎంసీ ప్రధాన కార్యాలయం లో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో విభాగాధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

**ఉప్పల్,ఆగస్టు6,(ప్రజాజ్యోతి):** తెలంగాణ సిద్ధాంతకర్త, విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్, వివిధ విభాగాల అధిపతులు (హెడ్స్ అఫ్ డిపార్ట్మెంట్స్ ), అధికారులు కలిసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన నిరంతర కృషి, ప్రజల ఆకాంక్షలకు ఆయన అందించిన మేధోపరమైన దిశానిర్దేశం, విద్యారంగంలో అందించిన విశిష్ట సేవలను అధికారులు స్మరించుకున్నారు. తెలంగాణ అభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజాసేవ పట్ల ఆయన చూపిన అంకితభావం భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శకమైన పౌర సేవలు అందించేందుకు కృషి చేయాలని అధికారులు సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ కు ఘన నివాళులు అర్పించారు.

# ఉద్యమ చరిత్రలో చెరగని ముద్ర ప్రొఫెసర్ జయశంకర్

ఘన నివాళులర్పించిన కొరిపల్లి శ్రీనివాస్



**శేరిలింగంపల్లి,ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాంతం అంకితభావంతో కృషి చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని దళిత రత్న డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకుని, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు కొరిపల్లి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ భావజాలాన్ని జీవితాంతం వ్యాప్తి చేస్తూ, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో ఆచార్య జయశంకర్ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యమ నాయకులు పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# సమాజ సేవలో పోలీసుల ముందడుగు.... రక్తదానం చేసిన ఎస్ఐ



**అల్వాల్, ఆగస్టు 6: (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా అల్వాల్‌లో లయన్స్ క్లబ్ మరియు టీఎక్స్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో అల్వాల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాఘవేందర్ రెడ్డి స్వచ్ఛందంగా రక్తదానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, రక్తదానం చేయడం ద్వారా ఒకరి ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుందని, ప్రతి ఆరోగ్యవంతుడూ నిర్భయంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, అత్యవసర పరిస్థితుల్లో రక్తదాతల సహకారం ఎంతో విలువైనదని పేర్కొన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను స్మరిస్తూ సమాజ సేవలో భాగంగా ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. శిబిరంలో పలువురు యువకులు, సామాజిక సేవకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రక్తదానం చేసిన ఎస్ఐ రాఘవేందర్ రెడ్డిని లయన్స్ క్లబ్, టీఎక్స్ హాస్పిటల్స్ ప్రతినిధులు అభినందించి జ్ఞాపిక అందజేశారు.

# చట్టాల పరిరక్షణకై జైల్ భరోను జయప్రదం చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య



**యాచారం, ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైల్ భరోను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య చెప్పారు. తమ్మలోనిగుడలో ఆ నాయకులు జైల్ భరో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం అంజయ్య మాట్లాడారు. ఈ నెల 10న కలెక్టరేట్ వద్ద జైల్ భరో ఉంటుందని చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి, కార్మిక, కర్షక చట్టాలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేలా ప్రయత్నిస్తుందన్నారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ చట్టాన్ని తొలగించి విబిజి రామ్ జి చట్టాన్ని తీసుకొచ్చి కూలీలకు పని లేకుండా కూలీల పొట్ట కొడుతుందని యధావిధిగా గత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలన్నారు. నూతన వ్యవసాయ చట్టాన్ని తీసుకొచ్చి చట్టాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించి రైతులే కూలీలుగా పనిచేసే దుస్థితిని తీసుకొస్తుందని మొండిపడ్డారు. చట్టాల పరిరక్షణకు కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున తరలి జయప్రదం చేయాలని కోరారు.

# తలకొండపల్లి నుండి 'చలో సరూర్ నగర్'కు కదిలిన తెరాస శ్రేణులు



**తలకొండపల్లి,ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):** సమాన హక్కులు సమాన అవకాశాలే లక్ష్యంగా సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించి తలపెట్టిన "సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ"కు తలకొండపల్లి మండల తెరాస శ్రేణులు భారీగా తరలివెళ్లారు.తెరాస నాయకురాలు కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు మండల యువజన విభాగం అధ్యక్షుడు వద్దే సాయి మరియు రామ్ సుల్తాన్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు గురువారం తలకొండపల్లి నుంచి సరూర్ నగర్ కు బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వద్దే సాయి మాట్లాడుతూ...సామాజిక న్యాయ తెలంగాణ సాధనే ధ్యేయంగా ఈ సంకల్ప సభను విజయవంతం చేయడానికి భారీగా తరలివెళు_న్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఇన్చార్జి రవి రాథోడ్,తెరాస ముఖ్య నాయకులు ఆంజనేయులు,శ్రీను, అంజి,లక్ష్మణ్, వెంకటయ్య,మల్లయ్య, సాయిలు, హనుమాన్,జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# ఫీజుల బకాయి బీజేపీ లడాయి.. మొయినాబాద్‌లో విద్యార్థుల సంతకాల సేకరణ

విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది: మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి పెద్ద మంగళారం 26 వర్డ్ కౌన్సిలర్ పడమటి మమత మోహన్ రెడ్డి






**మొయినాబాద్ :ఆగస్టు 6( ప్రజా జ్యోతి)** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని వీజేఐఈటీ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థుల సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. బీజేవైఎం చేవెళ్ల కన్వీనర్ షాపురం శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం మాట్లాడుతూ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా రాష్ట్రంలోని వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ఫీజులు చెల్లించలేక విద్యార్థులు కళాశాలల్లో అవమానాలు ఎదుర్కొంటున్నారని, వారి చదువులు, ఉన్నత విద్య, భవిష్యత్తు ప్రమాదంలో పడిందని పేర్కొన్నారు.

బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కూతురు మహేందర్ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. “ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి” అనే నినాదంతో విద్యార్థుల హక్కుల కోసం బీజేవైఎం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి జనేశ్వర్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పడమటి మమత రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు పడమటి మోహన్ రెడ్డి, నంద కిషోర్, మేకగూడెం మహేశ్, గూడెం రమేష్, వినోద్, సాయి, వికాస్, సుధాకర్, గణేష్‌తో పాటు బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ఆధ్వర్యంలో ప్రజాకవి గద్దర్ 3వ వర్ధంతి

**ఉప్పల్,ఆగస్టు6,(ప్రజాజ్యోతి):** ప్రజాకవి గద్దర్ (గుమ్మడి విట్టల్ రావు) 3వ వర్ధంతి సందర్భంగా గురువారం ఉదయం రాఘవేంద్ర కాలనీ చౌరస్తాలో ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ఆధ్వర్యంలో పుష్పాంజలి ఘటించి, రెండు నిమిషాల మౌన నివాళి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గద్దర్ అన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గద్దర్ అన్న పాటల ద్వారా కోట్లాది ప్రజల్లో చైతన్యం నింపారని, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయమని నాయకులు కొనియాడారు.ప్రజాకవి, ప్రజా గాయకుడు, సామాజిక ఉద్యమకారుడిగా గద్దర్ చూపిన మార్గం భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందనిలి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)లి మాట్లాడుతూ, తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ అన్న సేవలను చిరస్మరణీయంగా నిలిపేందుకు పలు చర్యలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా “గద్దర్ అవార్డులు”ఏర్పాటు చేసి కళా, సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో విశిష్ట సేవలందించిన వారిని గౌరవించడం కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ అన్న పట్ల చూపుతున్న గౌరవానికి నిదర్శనమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని , గద్దర్ ఆశయాలను భావితరాలకు చేర్చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బజార్ జగన్నాథ్ గౌడ్ (కాంగ్రెస్ పార్టీ రామంతపూర్ డివిజన్ కోఆర్డినేటర్), సందీప్ భూషణ్ (స్టేట్ జనరల్ సెక్రటరీ, ఎస్సీ సెల్), డా. ఏడ్ల అంజయ్య (సీనియర్ కాంగ్రెస్ నాయకులు), నాగరాజు (సీనియర్ కాంగ్రెస్ నాయకులు), డా. దుబ్బ రంజిత్ (అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ ఎకనామిక్స్ ), డా. ఆర్.ఎన్. శంకర్ పి హెచ్ డి ( ఎకనామిక్స్ ), డా. కిరణ్ సుకినే ( పి హెచ్ డి కామర్స్ ) సతీష్ పి హెచ్ డి కామర్స్) డా. రాజీవ్ పి హెచ్ డి తెలుగు) , డా. గౌరై రాజు, ( పి హెచ్ డి బిజినెస్ మానేజ్మెంట్ ), ఎం.డి. అష్రఫ్



(యూత్ నాయకులు), పవన్, శ్రీకాంత్ ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని గద్దర్ కు ఘన నివాళులర్పించారు.చివరగా, కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.”గద్దర్ అన్న ఆశయాలు ఆయన చూపిన మార్గం సమానత్వ సమాజ నిర్మాణానికి శాశ్వత స్ఫూర్తి.” అని అన్నారు

# తెలంగాణ 2047 లక్ష్యసాధనకు 1500 కోట్ల నిధులు అగ్రి వర్సిటీకి అవసరం

పిజెటిఎయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

అగ్రి వర్సిటీ దేశంలోనే మొదటి ర్యాంకు లో నిలవాలి

రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి

నిరంతర పరిశోధనలతో రైతాంగానికి చేరువ కావాలి

ఎంపీ ఈటెల రాజేందర్

ఆహార భద్రతలో స్వయం సమృద్ధి సాధించాలి

తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు పిఎల్ విశ్వేశ్వరరావు

రాజేంద్రనగర్ లోని పిజెటిఎయులో ఘనంగా జయశంకర్ జయంతి ఉత్సవాలు








**రాజేంద్రనగర్, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి)** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి ఉత్సవాలని రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు.దఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యసాధనలో వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషించనుందని ఆయనన్నారు. ఈ రంగ అభివృద్ధిలో వ్యవసాయ విశ్వవిద్యాలయం పాత్ర కీలకమైందని పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 నాటికి మానవ రహిత వ్యవసాయం సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఇతర పరిశోధనలను చేపట్టాలంటే కృత్రిమ మేదస్సు వినియోగానికి అవసరమైన మానవ వనరులు మరియు మౌలిక వసతుల కల్పనకు విశ్వవిద్యాలయం ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. ఈ ప్రణాళికల అమలుకి సుమారు 1500 కోట్ల రూపాయల నిధులు అవసరమని జానయ్య అభిప్రాయపడ్డారు. ఈ నిధుల సమీకరణ కోసం నాబార్డ్ ద్వారా 850 కోట్ల రూపాయల ప్రత్యేక నిధుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేశామన్నారు. ఈ ప్రతిపాదనల ప్రతిని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డికి వైస్ ఛాన్సలర్ అందించి సహకరించవలసిందిగా కోరారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం నుంచి 465 కోట్ల ప్రత్యేక సాయం కోసం మరో ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామని అల్దాస్ జానయ్య తెలిపారు. ఆ ప్రతిపాదన ప్రతిని గౌరవ పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కి అందించి తోడ్పాటు అందించవలసిందిగా వైస్ ఛాన్సలర్ కోరారు.రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం జయశంకర్ చేసిన కృషి అసమానమన్నారు. ఆయన ఆశయాలు అయిన నీళ్లు, నిధులు, నియామకాల సాధన కోసం మనమందరం కృషి చేయాలన్నారు. పూర్వ విద్యార్థిగా ఈ విశ్వవిద్యాలయ అభివృద్ధికి నిరంతరం సాయం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం వ్యవసాయ విశ్వవిద్యాలయం లో 70 శాతం అమ్మాయిలు విద్యను అభ్యసించడం ఆహ్వానించదగినదన్నారు. విద్యా ప్రమాణాలు ఇంకా మెరుగుపరుచుకొని, ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయం దేశంలోని ప్రథమ స్థానంలో నిలవాలని చిన్నారెడ్డి ఆకాంక్షించారు. మూడు తరాల ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన జయశంకర్ కోరుకున్న తెలంగాణ నేడు కాస్త ఒడిదుడుకులతో పయనిస్తుందని ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరై ప్రసంగించిన మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. అన్ని వర్గాల తెలంగాణ సాధన జయశంకర్ లక్ష్యమనీ, అందుకు మనమందరమూ కృషి చేయాలన్నారు. వ్యవసాయం అనేది సమాజానికి గుండెకాయ లాంటిదన్నారు. అశేష ప్రజానీకానికి సేవలందించి అందరికీ అన్నం పెట్టే ఈ వ్యవసాయ రంగానికి మరింత తోడ్పాటు అందించాల్సి ఉందన్నారు. విశ్వవిద్యాలయం రూపొందించిన వంగడాలు అనేకం అద్భుత ఆదరణ పొందాయని రాజేందర్ పేర్కొన్నారు. నిరంతర పరిశోధనలు చేస్తూ వాటిని రైతాంగం వద్దకి తీసుకెళ్లాలని ఆయన శాస్త్రవేత్తలకి సూచించారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి తాను ఎల్లపుడు తోడ్పడతానని రాజేందర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు గత రెండేళ్లుగా ఉపకులపతి చేపట్టిన సంస్కరణలని వివరించారు. విశ్వవిద్యాలయ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల అంశాలను పరిష్కరించడానికి సహకరించవలసిందిగా అతిథుల్ని కోరారు. అనంతరం అతిథుల్ని విశ్వవిద్యాలయ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ సి.హెచ్. వేణుగోపాల రెడ్డి, విశ్వవిద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసమే మొక్కల పంపిణీ

రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్

**తలకొండపల్లి,ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):** పర్యావరణ పరిరక్షణ కోసమే మొక్కల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ అన్నారు.హరితహారం కార్యక్రమంలో భాగంగా తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో గురువారం ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు.ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి,దానిని సంరక్షించి గ్రామాన్ని పచ్చదనంతో నింపాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సప్పిడి ఆంజనేయులు,గ్రామ కార్యదర్శి రవీందర్,వార్డు సభ్యులు కె.మధు యాదవ్,ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహా,మత్స్యకార సొసైటీ జనరల్ సెక్రెటరీ చిల్కం శేఖర్,మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు,గ్రామ పెద్దలు బాల్ రెడ్డి,నారాయణరెడ్డి,నరసింహ గౌడ్,చిల్కం పకీర,రంగయ్య,జంగయ్య,యువ నాయకులు రొయ్యల రమేష్,తిక్కల మహేష్,శశికిరణ్ మరియు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.



## చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు

**శేరిలింగంపల్లి,ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణ,ప్రజల భద్రత,నేరాల దర్యాప్తును మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టినాము అని తెలిపారు.డీసీపీ చింతమనేని శ్రీనివాస్,సిహెచ్. వై శ్రీనివాస్ కుమార్ ఏసీపి సూచన మేరకు గురువారం చందానగర్ లో బీఎస్ఎన్ఎల్ ఎక్స్ రోడ్, హుడా కాలనీ ఎక్స్ రోడ్, ఆర్‌యూబీ ఎక్స్ రోడ్, నల్లగండ్ల అండర్ బ్రిడ్జ్, లింగంపల్లి రైల్వే స్టేషన్, లింగంపల్లి రైతు బజార్, గోపనపల్లి ఎక్స్ రోడ్ ప్రాంతాల్లో మొత్తం 26 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు.ఈ ప్రాంతాలు నేరాల నివారణ దృష్ట్యా అత్యంత కీలకమైనవిగా గుర్తించబడ్డాయి.ఈ సీసీ కెమెరాల ఏర్పాటుకు అవసరమైన నిధులలో భాగంగా చందానగర్‌కు చెందిన శ్రీ మిర్యాల రాఘవరావు గారు మా విజ్ఞప్తిని సానుకూలంగా స్వీకరించి రూ.3,00,000/- చెక్కును విరాళంగా అందజేశారు.సీసీ కెమెరాల ఏర్పాటు పనులను వారం రోజుల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురాగలము.ప్రజల భద్రత కోసం పోలీసులకు సహకరిస్తున్న మిర్యాల రాఘవరావు కి చందానగర్ మా హృదయపూర్వక కృతజ్ఞతలు..చందానగర్ పెద్దలకు విజ్ఞప్తి... ప్రజల రక్షణకు,దొంగతనాల నివారణ,చేదించుటకు సీసీ కెమెరా లు చాలా అవసరం... ప్రతీ ఇంటి అన్ని ముందు రోడ్లు కవర్ చేయాలని పోలీసులు తెలిపారు.



## ఉప్పల్ నియోజకవర్గ ఆలయాలకు బోనాల చెక్కులు పంపిణీ చేసిన వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,ఆగస్ట్6,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ ఆలయాలకు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన బోనాల చెక్కులను గురువారం హబ్సిగూడలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిఅధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులకు బోనాల చెక్కులను అందజేసి, ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామని బోనాల పండుగను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ఆలయాల పట్ల తాను ప్రత్యేక శ్రద్ధ చూపు తున్న అని ఆలయాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన చర్యలు కొనసాగుతాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, అధికారులు, పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు భావితరాలకు ఆదర్శం

అలియాబాద్ మున్సిపాలిటీ ఛైర్పర్సన్ కంతం శిరీష కృష్ణారెడ్డి



**శామీర్ పేట్, ఆగస్టు 06,(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు భావితరాలకు ఆదర్శప్రాయమని అలియాబాద్ మున్సిపాలిటీ ఛైర్పర్సన్ కంతం శిరీష కృష్ణా రెడ్డి అన్నారు. గురువారం ప్రొఫెసర్ కె. జయశంకర్ జయంతి సందర్భంగా అలియాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మేధావి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఆయన చేసిన పరిశోధనలు, ఉద్యమం, త్యాగం చిరస్మరణీయమని, సమాజ అభివృద్ధి కోసం విద్య, సామాజిక చైతన్యం, ప్రజాసంక్షేమం ఎంతో కీలకమని ఆయన బోధించిన విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి ఎ. వెంకటేశం, మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్‌లో కొలువుదీరిన ఆలయ నూతన పాలకవర్గం

**ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ పాలకవర్గం ప్రమాణ స్వీకారం..**
**ఆలయ చైర్మన్‌గా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డి**
**పాలకవర్గానికి అభినందనలు తెలిపిన భక్తులు,పలువురు నేతలు...**

**తలకొండపల్లి,ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో 400 ఏండ్లకు పైగా చరిత్ర కలిగి స్వయంభుగా దక్షిణ భాగాన వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన పాలకవర్గం గురువారం ప్రమాణ స్వీకారం చేసి కొలువుదీరింది.ఆలయ ప్రాంగణంలో పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి స్నేహలత,ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ ప్రణీత్‌లు ముఖ్య అతిథులుగా హాజరై పాలకమండలి సభ్యులచే ప్రమాణ స్వీకారం జరిపించారు.అనంతరం సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆలయ కమిటీ చైర్మన్‌గా జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డిని మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అదేవిధంగా ఆలయ కమిటీ డైరెక్టర్లుగా కటికెల జంగయ్య,కాకి జయమ్మ,మాదు ప్రవీణ్ రెడ్డి,సంపంగి బాలరాజు,దానగల్ల వెంకటయ్య,రమేష్‌లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ఎండోమెంట్ అధికారులతో కలిసి నూతన పాలకవర్గం సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు.ఎండోమెంట్ అధికారులు చైర్ పర్సన్ తో పాటు డైరెక్టర్లను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన ఆలయ కమిటీ చైర్మన్ జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...400 ఏండ్ల చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.విడుతల వారీగా ఆలయాన్ని అంగ వైభవంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.పుట్టిన ఊరికి సేవ చేయడానికి ఆలయ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించానని ఆయన కొనియాడారు.రాజకీయాలు పక్కనబెట్టి ఆలయ అభివృద్ధికి నాయకులందరూ సమిష్టిగా కలిసి రావాలని ఆయన కోరారు. **ఆలయ అభివృద్ధికి ముందుకొచ్చిన దాతలు** రాంపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం నూతన ఆలయ కమిటీ చైర్మన్ జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డి డైరెక్టర్ల ఆధ్వర్యంలో ఆలయ పరిరక్షణకై సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామానికి చెందిన మిద్దెల నారాయణరెడ్డి తనయుడు ధీరజ్ రెడ్డి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ఆలయంలో భక్తులకు అనుగుణంగా స్టీల్ రాడ్స్ ఏర్పాటు చేస్తానని తలకొండపల్లి మండల రెడ్డి సంఘం అధ్యక్షులు రఘుమా రెడ్డి ముందుకొచ్చి కమిటీ చైర్మన్ కు తెలియజేయడం జరిగింది.అలాగే గ్రామానికి చెందిన మాధు రవీందర్ రెడ్డి యొక్క అల్లుడు రవీందర్ రెడ్డి ఆలయంలో మార్బుల్స్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినట్లు పాలకమండలి సభ్యులు పేర్కొన్నారు.పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవంలో పలువురు నేతలు,భక్తులు,యువకులు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపి విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో



నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి,గ్రామ హనుమాన్ దేవాలయ చైర్మన్ మాదు వెంకట్ రెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్లు శ్యామ్ సుందర్ రెడ్డి,శ్రీనివాసచారి,ధరణి శివశంకర్ రెడ్డి,గ్రామ పెద్దలు రామ్ రెడ్డి,కాకి కృష్ణ,చిన్న హరిమోహన్ రెడ్డి,మాధు కృష్ణారెడ్డి,రెడ్డి సంఘం తలకొండపల్లి మండల అధ్యక్షులు రఘుమా రెడ్డి,మిద్దెల ధీరజ్ రెడ్డి,వార్డు సభ్యులు తిక్కల జంగిలి,బరమోని చంద్రకళ సుధాకర్,పబ్బ రమేష్,నాయకులు యోన్నం శ్రావణ్ కుమార్ రెడ్డి,వడ్డె పెంటయ్య,రంగా రెడ్డి,మాదు అశోక్ రెడ్డి,కాకి లక్ష్మయ్య,అవంచా నర్సింహారెడ్డి,రేణు రెడ్డి,మాదు సుదర్శన్ రెడ్డి,తిక్కల కృష్ణ,వెంకటయ్య,కాకి రాములు, నరసింహారెడ్డి,యువకులు కాకి వినోద్,తిక్కల శివ,సంపంగి వెంకటేష్,శ్రీకాంత్,
రాము,జగదీష్,కుమార్,శివ,గణేష్,వంశీ,కిరణ్,చందు తదితరులున్నారు.

# సమత మూర్తి స్ఫూర్తి కేంద్రం సమరసత, సమానత్వ విలువలకు చిరునామా

**శ్రీ రామానుజుల సమానత్వ సందేశం నేటికీ సజీవం**
**తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా**
**ముచ్చింతల్‌లో సమతా మూర్తి స్ఫూర్తి కేంద్ర సందర్శన లో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా**
**గవర్నర్ కు శ్రీ రామానుజాచార్యుల వారి జీవిత చరిత్ర పుస్తకాలను బహుకరించిన శ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి**







**రాజేంద్రనగర్, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి)** ముచ్చింతల్‌లోని శ్రీ సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రం ఆధ్యాత్మికత, సమరసత, సమానత్వ విలువలకు చిరస్థాయిగా నిలిచే దివ్యక్షేత్రమని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. గురువారం తన సతీమణి జానకి శుక్లాతో కలిసి తొలిసారిగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ లోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించిన గవర్నర్, ఈ పుణ్యక్షేత్రం తనకు అపూర్వమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని పేర్కొన్నారు. బ్యాటరీ వాహనంలో స్ఫూర్తి కేంద్రాన్ని పరిశీలించిన గవర్నర్ దంపతులు, సమతామూర్తినీ దర్శించుకున్నారు. వేద పండితులు గవర్నర్ దంపతులకు తీర్థ ప్రసాదాలు అందించి వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం 216 అడుగుల ఎత్తైన శ్రీ రామానుజాచార్యుల పంచలోహ విగ్రహాన్ని దర్శించుకున్నారు. తదనంతరం సమతా మూర్తి కేంద్రంలోని 108 దివ్యదేశాల విశిష్టతను తెలుసుకున్నారు. కేంద్ర విశేషాలను అహోబిల జీయర్ స్వామి, కృష్ణ స్వామి గవర్నర్ దంపతులకు వివరించారు. హారతి కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం వైకుంఠనాథ భగవానుడిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.చివరగా స్వామీజీ కుటీరంలో శ్రీ త్రిదండి చిన జీయర్ స్వామిని గవర్నర్ దంపతులు కలిశారు. ఈ సందర్భంగా శ్రీ రామానుజాచార్యుల విశిష్ట సేవలు, విశిష్టాద్వైత తత్వం, సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రం నిర్మాణ లక్ష్యం, ఇక్కడ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల గురించి జీయర్ స్వామి వివరించారు. అనంతరం గవర్నర్ దంపతులను శాలువాతో శ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి సత్కరించి సమతా మూర్తి ప్రతిమ, భగవత్ రామానుజ పుస్తకాన్ని , శ్రీ రామానుజచార్యుల వారి జీవిత చరిత్ర, చిత్ర కథ, సత్య సంకల్ప పుస్తకాలు సహా పలు పుస్తకాలను బహుకరించారు. ఆశీస్సులు అందజేశారు. గవర్నర్ స్వామివారికి మెమెంటో అందించారు. ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ, సమతా మూర్తి విగ్రహం సమరసతకు, సామాజిక సమానత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. దేశంలో అత్యంత విశిష్టమైన ఆధ్యాత్మిక క్షేత్రాల్లో సవతా మూర్తి స్ఫూర్తి కేంద్రం ఒకటిగా నిలిచిందన్నారు.వేదాలు బోధించిన విలువలను శ్రీ రామానుజాచార్యులు తమ జీవితంలో ఆచరించి చూపారని కొనియాడారు. వెయ్యేళ్ల క్రితమే జాతి, భాష, వర్ణ భేదాలకు అతీతంగా సమానత్వ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన మహనీయుడని పేర్కొన్నారు. విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని ప్రపంచానికి చాటిచెప్పి భక్తి ఉద్యమానికి నూతన దిశానిర్దేశం చేసిన మహోన్నత ఆధ్యాత్మిక విప్లవకారుడిగా శ్రీ రామానుజులను అభివర్ణించారు. దేవుడిని ఆరాధించడం, మోక్షాన్ని పొందడం ప్రతి మానవుడి హక్కు. ఆ హక్కును నిరాకరించే అధికారం ఎవరికీ లేదు. దేవుని దృష్టిలో అందరూ సమానులే" అనే శ్రీ రామానుజాచార్యుల సందేశం యుగయుగాలకు మార్గదర్శకమని గవర్నర్ అన్నారు. వ్యక్తిగత శ్రేయస్సుకంటే సమాజ శ్రేయస్సే ముఖ్యమనే ఆయన బోధనలు నేటి సమాజానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు.

# గద్దర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**





**తలకొండపల్లి,ఆమనగల్,ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):** ప్రజా యుద్ధ నౌక గద్దర్ తన పాటలు,కవిత్వం ద్వారా సమాజంలోని అణగారిన వర్గాల గొంతుకగా నిలిచారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.ఆమనగల్ పట్టణంలో గురువారం మహాకవి,ప్రజా గాయకుడు,విప్లవ సాంస్కృతిక ఉద్యమకారుడు గద్దర్ శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....గద్దర్ తన పాటలు,కవిత్వం ద్వారా సమాజంలోని అణగారిన వర్గాల గొంతుకగా నిలిచారని అన్నారు.సామాజిక న్యాయం,సమానత్వం,మానవ విలువల కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత వ్యక్తి గద్దర్ అని కొనియాడారు.ప్రజల సమస్యలను తన కళారూపాల ద్వారా దేశవ్యాప్తంగా చాటి చెప్పి సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో ఆయన విశేష కృషి చేశారని పేర్కొన్నారు.గద్దర్ చూపిన మార్గం భావితరాలకు ఆదర్శప్రాయమని,ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిచ్చేలా ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు.తెలుగు సాహిత్యం,జానపద కళారంగం,ప్రజా ఉద్యమాల చరిత్రలో గద్దర్ సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ శర్మ,మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్,కౌన్సిలర్ పాపిశెట్టి రాములు,టైగర్ జంగయ్య,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజా సంఘాల ప్రతినిధులు,కళాకారులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గద్దర్‌కు నివాళులర్పించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ లో ఘనంగా ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుక

**కొడంగల్ ఆగస్టు 6 ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి మరియు సిబ్బంది ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జయశంకర్ సార్ తొలి దశ మరియు మలిదశ తెలంగాణా ఉద్యమాల్లో పాల్గొన్న గొప్ప పోరాట యోధుడే గాక తెలంగాణ సిద్ధాంత కర్త కూడా అని కీర్తించారు. అతడు తెలంగాణ నీళ్లు, నిధులు, నియామకాలు తెలంగాణ ప్రజల హక్కు అని నినదించి, ముల్కి – నాన్ ముల్కి, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ అను ఉద్యమాలకు నేతృత్వం వహించిన అసలు సిసలైన తెలంగాణ వాది అన్నారు. జయశంకర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తెలంగాణ అభ్యున్నతికి పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి. రాంబాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. ఆర్. శ్రీనివాస్, డా. కె. రమేష్ బాబు, డా. ఇ. సోమ్లా, డా. వి. శ్రీధర్ కుమార్, బంటు నర్సిములు, పి. వెంకటయ్య ఇతర అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆనందోత్సాహాలతో తీజ్ ఉత్సవాలు



**మేడ్చల్, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు సైదోనిగడ్డ తాండాలో గురువారం తీజ్ ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లావుడ్య శ్రీదేవి రమేష్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చామకూర మహేందర్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తీజ్ పండుగ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేసే విశిష్ట పండుగ అని పేర్కొన్నారు. శ్రావణ మాసంలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకల్లో లంబాడ మహిళలు, యువతులు సంప్రదాయ వేషధారణలో నృత్యాలు చేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తాండా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రజిత దేవేందర్ రెడ్డి, మున్సిపాలిటీ కౌన్సిలర్లు,నాయకులు భాస్కర్ యాదవ్, అకిటి నవీన్ రెడ్డి, గోపని వెంకటేష్, శ్రీశైలం యాదవ్, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, వీర్లపల్లి రాజమల్లారెడ్డి, జగన్ రెడ్డి, భాగ్య రెడ్డి, కత్తి సురేందర్, యూనిస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాలు విద్యార్థులకు ఆదర్శం

**చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జయంతి వేడుకలు**



**చేవెళ్ల, ఆగస్టు 6(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చేవెళ్లలో తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ చేసిన విశిష్ట సేవలు చిరస్మరణీయమని అన్నారు. విద్యా రంగంలో ఆయన అందించిన మార్గదర్శకత్వం, సమాజ అభ్యున్నతికి చేసిన కృషి, నైతిక విలువలు, ప్రజాసేవ పట్ల చూపిన అంకితభావం విద్యార్థులకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. విద్యార్థులు ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం అధ్యాపకులు డా. ఎం. రమేష్‌బాబు, డా. ఎన్. విజయలక్ష్మి, ఎల్. విష్ణుప్రియ, జె. మహేందర్ గౌడ్, జి. మహేందర్ గౌడ్, ఎ. కవితలు ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన మేధోపరమైన నాయకత్వం, విద్యా రంగ అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆచార్య జయశంకర్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## చేనేత సహకార సంఘం అధ్యక్షులు కర్నాటి వజ్రమ్మ వెంకటరమణ సన్మానించిన శాంతి సాయి జెన్ శేఖర్



**ఉప్పల్,ఆగస్టు6,(ప్రజాజ్యోతి):** గట్టుప్పల్ చేనేత సహకార సంఘం అధ్యక్షురాలిగా కర్నాటి వజ్రమ్మ వెంకటేశం ఎన్నికైన సందర్భంగా నాచారం డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె చేనేత కార్మికుల సంక్షేమం, సంఘ అభివృద్ధి కోసం సమర్థవంతంగా పనిచేసి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చండూరు మాజీ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, సాయిదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్‌లో చేరిన యువ నాయకుడు

**తలకొండపల్లి, ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన యువ నాయకుడు సప్పిడి రమేష్ గురువారం బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు కృష్ణారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి సప్పిడి రమేష్ ను పార్టీలోకి సాధనంగా ఆహ్వానించారు



అనంతరం రమేష్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి పార్టీలో చేరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి,శ్రీ లక్ష్మి వెంకటేశ్వర దేవాలయ చైర్మన్ జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి కృష్ణ,అశోక్ రెడ్డి,కాకి లక్ష్మయ్య,వార్డు సభ్యుడు తిక్కల జంగయ్య,వెంకటయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి,వెంకటేష్,శివ, జగదీష్,కుమార్,రాము,శివ తదితరులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు**

**గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ వ్యూహారచన**

**జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన మైలార్దేవుపల్లిలో సమీక్ష సమావేశం**





**రాజేంద్రనగర్, ఆగష్టు 06 (ప్రజా జ్యోతి)** బూత్ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధ్యక్షతన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లిలోని దుర్గ కన్వెన్షన్ లో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఎన్నికల్లో విజయాన్ని లక్ష్యంగా పెట్టుకుని పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని నాయకత్వం పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం అమలు పురోగతిని సమీక్షించారు. ఓటరు నమోదు, సవరణ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు ప్రతి అర్హుడిని జాబితాలో చేర్చేలా నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. బూత్ స్థాయి నుంచి మండల, నియోజకవర్గ స్థాయి వరకు సమన్వయంతో పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, ఉమ్మడి జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, చైర్‌పర్సన్లు, పార్టీ ఇన్‌చార్జ్‌లు, చేవెళ్ళ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన బీమ్ భారత్, వికారాబాద్ డీసీసీ అధ్యక్షుడు ధారాసింగ్, మాజీ ఎమ్మెల్యే కె ఎల్ ఆర్ చేవెళ్ల అసెంబ్లీ కోఆర్డినేటర్, చైర్మన్ జ్ఞానేశ్వర్, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, సార్ ఇన్‌చార్జ్‌లు, మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# 10న జరిగే జైల్ బరోను జయప్రదం చేయండి

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్**

**కొడంగల్ ఆగస్టు 6 ప్రజా జ్యోతి న్యూస్** : కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను మరింత వేగంగా అమలు చేస్తున్నందున రైతు సంఘం, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 10న దేశ వ్యాప్తంగా జైల్ బరో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ తెలిపారు. గురువారం కోడంగల్ పట్టణంలో విలేకరులతో మాట్లాడుతు ప్రధానంగా నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికులకు నష్టం కలిగించే విధంగా 8 గంటల పనిని 12 గంటల వరకు పెంచుకునేందుకు యాజమాన్యాలకు పూర్తి స్వేచ్ఛనిస్తూ ఉద్యోగ భద్రత లేకుండా పోయిందన్నారు. అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం స్థానంలో విబి జి రాంజీ పథకం తీసుకొచ్చి ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచారన్నారు.రైతులకు నష్టం కలిగించే విధంగా నూతన విద్యుత్ చట్టం, విత్తన సవరణ చట్టం తీసుకొచ్చారని దీనివల్ల రైతులకే కాకుండా వినియోగదారులకు కూడా నష్టం కలుగుతుందని తెలిపారు. అందుకని ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నందున వాటిని ఉపసంహరించుకోవాలని తెలియజేస్తూ రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున జైల్ బరో నిరసన ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# ఇబ్బందుల్లో జూనియర్ కళాశాల

**కనీస వసతులు లేక విద్యార్థుల అవస్థలు**

**గదులు లేక ఇరుకు గదుల్లోనే పాఠాలు బోధన**

**రెండేళ్లుగా మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్న బాలికలు**

**కన్నెత్తి చూడని ప్రజాప్రతినిధులు, అధికారులు**




**బషీరాబాద్, ఆగష్టు 06 -- ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు 150 మంది విద్యార్థులకు కనీస వసతుల లేమితో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కళాశాలలో తగిన తరగతి గదులు లేకపోవడంతో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలోనే ఇరుకు గదుల్లోనే పాఠాలు నిర్వహిస్తున్నారు. దీంతో విద్యార్థులు అసౌకర్యంగా కూర్చొని చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.ముఖ్యంగా బాలికలు మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత రెండేళ్లుగా మరుగుదొడ్ల సమస్య పరిష్కారం కాకపోవడంతో ప్రతిరోజూ ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని తెలిపారు. బాలురు మూత్రశాలలకు వెళితే ఆ చుట్టూ ప్రాంతాల కంపచెట్లు ఉండడంతో పాములు రావడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు.కళాశాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు పలుమార్లు కోరినప్పటికీ ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. సమస్యలు తెలిసినా ఎవరూ పట్టించుకోకపోవడంతో విద్యార్థులు, అధ్యాపకులు ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి జూనియర్ కళాశాలలో మరుగుదొడ్లు, అదనపు తరగతి గదులు తదితర మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని, ఇంటర్మీడియట్ బోధనకు మూడు సబ్జెక్టులకు పోస్టుల కాళీ ఉన్నాయి కాబట్టి వాటిని కూడా భర్తీ చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వారోత్సవ వేడుకలు

**పోడు రైతులపై అటవీ అధికారుల దాడులు ఆపాలి**

**ఆదివాసి గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలి**

**తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం(ఎంఊా) జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం.**

**వేమనపల్లి** : మండల కేంద్రంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (ఎంఊా) ప్రపంచ ఆదివాసి దినోత్సవ వారోత్సవాలు నిర్వహించడం జరిగింది ముందుగా సంఘం జండాను సంఘం మండల అధ్యక్షుడు మడే మదనయ్య ఆవిష్కరించారు ముఖ్య అతిథులుగా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భాగాల రాజన్న ఎర్మ పున్నం హాజరై మాట్లాడుతూ ఆదివాసి దినోత్సవ స్ఫూర్తిని గ్రామ గ్రామానికి చేరవేయడం కోసం ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఆగస్టు 6వ తేదీ నుండి ఆగస్టు 13వ తేదీ వరకు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందనీ ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల హక్కులను పూర్తిగా కాలరాస్తూ ఐదవ షెడ్యూల్ లో కలపడానికి అవకాశం ఉన్న గ్రామాలను కూడా గుర్తించకుండా ఆ గ్రామాలకు అన్యాయం చేస్తూ ఆదివాసులను నట్టేట ముంచేస్తున్నారని, అటవీ శాఖ అధికారులు ఉత్సాహాన్ని ప్రదర్శిస్తూ పోడు వ్యవసాయం చేసుకునే ఆదివాసీలపై దౌర్జన్యాలు చేస్తూ వారిపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేయడం, దసలీ వ్యవసాయంపై ఆధారపడి జీవించే ఆదివాసి రైతులను వారు వేసుకున్న పట్టుపురుగులను చంపేసి ఆర్థికంగా నష్టపరుస్తున్నారు చట్టం ప్రకారం ఆదివాసులకు అడవి పై ఆధారపడి జీవించే హక్కులు ఉన్నప్పటికీ దుర్మార్గంగా వ్యవహరిస్తూ అటవీశాఖ అధికారులు ఆదివాసులను ఒక దొంగల లాగా చేస్తూ అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు. అటవీ అధికారుల ఆంక్షల మూలంగా ఆదివాసి గ్రామాలకు కనీస సదుపాయాలు రోడ్డు కూడా వేయనువ్వడం లేదన్నారు ఆదివాసి గ్రామాలకు రాడ్ సౌకర్యం లేకపోవడం తో వర్షాకాల సమయం లో అనారోగ్యంతో ఉన్నవారు, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు సకాలం లో వైద్యం అందక ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. ఆదివాసులాంటే ఈ ప్రభుత్వాలకు ఎందుకు పట్టడం లేదని అన్నారు. ఆదివాసీల పై దాడి చేసిన రేంజ్ అధికారిని ఆదివాసీల పోరాటం మూలంగా సస్పెండ్ చేయించిన ఘనత ఆదివాసులకు ఉందని గుర్తు చేశారు భవిష్యత్తులో ఆదివాసి పోడు రైతుల పైన దసలి రైతుల పైన అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తే ఆ రూపం లో మా పోరాటం ఉంటుందన్నారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా ఆదివాసీల అభివృద్ధి కోసం నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు, ప్రపంచ ఆదివాసి దినోత్సవ వారోత్సవాల సందర్భంగా చెన్నూరు పట్టణ కేంద్రంలో ఆగస్టు 8వ తేదీన ఘనంగా ర్యాలీ సభ నిర్వహించబడుతుంది ఆ సభకు ఆదివాసీలందరూ పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు మర్మల మల్లేశ్వరి, కొమిరెల్లి మొండి, కొమురం సమ్మయ్య, మండల నాయకులు మదునయ్య, సిడం కిష్టయ్య, కిరణ్, పుల్లయ్య, పోచన్న, స్వరూప, శ్రీను, చంద్రశేఖర్, శంకర్, రమేష్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ఒక బిడ్డ 18 ఏళ్ల ఖర్చు 1.89 కోట్లా...

**హైదరాబాద్ :** ప్రస్తుతం దేశంలో ప్రతీ ఒక్కటి ఖర్చులు పెరిగిపోయాయి. దీంతో యువత పెళ్లిళ్లు అంటేనే ఆమడ దూరం పారిపోతున్నారు. ఇక పెళ్లిళ్లు చేసుకున్న వారు పిల్లలను కనాలంటేనే ఖర్చులు లెక్కేస్తున్నారు. ఒక్కరు ముద్దు, అసలే వద్దు అంటూ పిల్లల విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఓ వీడియో ఇప్పుడు సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది. భారత్‌లో ఒక బిడ్డను 18 ఏళ్ల వరకు పెంచాలంటే ఎంత ఖర్చు అవుతుందనే అంశంపై కంటెంట్ క్రియేటర్ విఖ్యాత్ సింగ్ చేసిన ఓ ఇన్‌స్టాగ్రామ్ వీడియో ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఒక మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి.. పిల్లలు పుట్టి, 18 ఏళ్లు వచ్చే వరకు వారికి అయ్యే ఖర్చులను లెక్కించాడు.ఒక కుటుంబం ఒక్కో బిడ్డకు సుమారు రూ.1.39 కోట్లు వెచ్చించాల్సి వస్తుందని విఖ్యాత్ సింగ్ అంచనా వేశారు. ద్రవ్యోల్బణం, ఉన్నత విద్య ఖర్చులు, పెట్టుబడులు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటే ఈ మొత్తం కాస్తా.. రూ.2 కోట్లకు పైగా చేరవచ్చని పేర్కొన్నారు. గర్భధారణ, డెలివరీ, మెడికల్ టెస్టులు, మందులు వంటి ఖర్చులకు సుమారు రూ.3 లక్షలు అవసరమవుతాయని విఖ్యాత్ సింగ్ చెప్పారు. పుట్టిన తర్వాత తొలి 2 ఏళ్లలో డైపర్లు, టీకాలు, ఫుడ్, ఇతర అవసరాల కోసం మరో రూ.6 లక్షలు ఖర్చు చేయాల్సి వస్తుందని చెప్పారు.2 ఏళ్ల వయసు నుంచి 18 ఏళ్ల వరకు పిల్లల ఆహారానికి మొత్తంగా రూ.15 లక్షలు ఖర్చు పెట్టాలని విక్రాంత్ సింగ్ తెలిపారు. వారి విద్యకు ప్లే స్కూల్ నుంచి స్కూల్ ఫీజులు, పుస్తకాలు, యూనిఫారాలు, ట్రిప్స్ కలిపి ఇంకో రూ.33 లక్షలు అవసరమవుతాయని లెక్కించారు. ఇక ట్యూషన్లకు రూ.9 లక్షలు.. ఆరోగ్య సంరక్షణకు రూ.5.4 లక్షలు.. ఎంటర్‌టైన్‌మెంట్ కోసం రూ.9 లక్షలు.. బట్టలకు రూ.7.2 లక్షలు.. ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లకు రూ.4 లక్షలు.. స్పోర్ట్స్, కల్చరల్ ఈవెంట్లకు రూ.8 లక్షలు.. రవాణాకు రూ.8 లక్షలు.. పిల్లలు పుడితే పెద్ద ఇంట్లో నివసించాల్సిన అవసరం వస్తుందని అందుకు అదనంగా అద్దెకు రూ.32.4 లక్షలు ఖర్చవుతుందని వివరించారు.ఈ క్రమంలోనే విఖ్యాత్ సింగ్ విడుదల చేసిన ఈ వీడియో సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ కావడంతో నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. విఖ్యాత్ సింగ్ చెప్పినట్లు పిల్లల పెంపకం ప్రస్తుతం ఆర్థికంగా ఎంతో భారంగా మారిందని కొందరు నెటిజన్లు అంగీకరిస్తూ పోస్టులు పెడుతున్నారు. కానీ మరికొందరు మాత్రం తీవ్రంగా ఖండిస్తున్నారు. అన్నీ డబ్బుతోనే ముడిపెట్టకూడదని హితవు పలుకుతున్నారు. పిల్లలు ఇచ్చే ఆనందం, ప్రేమ, కుటుంబానికి వచ్చే సంతోషాన్ని ఎంత డబ్బుతో అయినా కొలవలేమని పేర్కొంటున్నారు. పిల్లల వల్ల కలిగే ఆనందానికి ఎలాంటి విలువ కట్టలేమని పలువురు నెటిజన్లు తమ అభిప్రాయాలను పంచుకున్నారు

## కొనసాగుతున్న ఆయూష్ మెడికోల అందోళన

**హైదరాబాద్ :** తెలంగాణ ఆయుష్ హౌస్ సర్జన్స్ అండ్ పోస్ట్ గ్రాడ్యుయేట్స్ జాయింట్ ఆక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆయుష్ వైద్య విద్యార్థులు స్టైఫండ్ పెంపు కోసం నిరవధిక సమ్మె చేపట్టారు. ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తూ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నప్పటికీ, తమ న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా స్టైఫండ్ పెంపు కోసం ప్రభుత్వానికి వందలసార్లు విజ్ఞప్తులు చేసినా ఎలాంటి ఫలితం లేకపోయిందని విద్యార్థులు పేర్కొన్నారు.

# బోనాలకు భారీగా నిధులు మంజూరు

**ఉప్పల్ నియోజకవర్గంలో 190 ఆలయాలకు రూ.56.17 ,500 లక్షల నిధులు**

**ఆలయ కమిటీలకు చెక్కుల పంపిణీ చేసిన వేములవాడ ఏమ్మెల్యే అది శ్రీనివాస్**

**ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జీ పరమేశ్వర్‌రెడ్డి**





**ఉప్పల్,ఆగస్టు6,(ప్రజాజ్యోతి):** బోనాలకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులను మంజూరు చేసిందని ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లోనే రూ.20 కోట్ల నిధులకు పైగా కేటాయించిందన్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో బోనాలను జరుపుకునేందుకు ఆలయాల వద్ద కావాల్సిన ఏర్పాట్లకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు అందులో భాగంగానే నిధులను మంజూరు చేస్తుందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని 190 ఆలయాలకు రూ.56,17,500 చెక్కులను గురువారం అది శ్రీనివాస్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. ఎంజిఆర్ఐ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆయా ఆలయాల నిర్వాహకులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చెర్లపల్లి ,కాప్రా మాజీ కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి,స్వర్ణరాజ్ శివమణి కార్యనిర్వాహణాధికారి వెంకన్న,ఆలయాల కమిటీ ప్రతినిధులు, దేవాదాయ ధర్మాదాయ శాఖాధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# ప్రమాదం పొంచి ఉన్న రోడ్డుకు మరమత్తులు

**తలకొండపల్లి,ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల కేంద్రంలోని వివేకానంద చౌరస్తా వద్ద రోడ్డు వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారింది.దీంతో అక్కడ నీళ్లు నిలిచి ప్రయాణికులకు వాహనదారులకు ప్రమాదకరంగా తయారైంది.తలకొండపల్లి గ్రామ పాలక మండలి వెంటనే ఆర్.అండ్.బి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.స్పందించిన ఆర్.అండ్.బి అధికారులు యాపెల్ సంస్థ ద్వారా రోడ్డు మరమ్మతులు చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ లలిత జోతయ్య,ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్ ముదిరాజ్,సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ సాయి కిరణ్,వార్డు సభ్యుడు వెంకటేష్ యాదవ్,మాజీ వార్డు సభ్యులు దశరథం,విఠల్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ కు ఘన నివాళి



**పరిగి, ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంతపరమైన పునాదులు వేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కె. జయశంకర్ జయంతి సందర్భంగా పరిగి మండల తహసీల్ కార్యాలయ ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ వాసు చంద్ర, తహసీల్దార్ వెంకటేశ్వరి, డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొని జయశంకర్ సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, భావితరాలకు ఆదర్శప్రాయమని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

**కొడంగల్ ఆగస్టు 6 ప్రజా జ్యోతి న్యూస్** : గురువారం కోడంగల్ మండలము లక్ష్మిపల్లి గ్రామంలో లక్ష్మిపల్లి సర్పంచ్ బెన్నూర్ శివప్ప, అంగడి రాయచూరు సర్పంచ్ కుమ్మరి నాగప్ప ఆధ్వర్యంలో గ్రామ కమిటీ నిర్వహించడం జరిగింది, లక్ష్మిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బంకుల సత్యప్ప ,వైస్ ప్రెసిడెంట్ గా బెన్నూర్ పకీరప్ప , కాంగ్రెస్ పార్టీ బూత్ అధ్యక్షునిగా కురువ వెంకటప్ప బెన్నూర్ నరేష్ కొత్తింటి శ్రీనివాస్ లను కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు కార్యకర్తల మధ్యన విరిని ఎన్నుకోవడం జరిగిందని నాయకులు తెలిపారు.



# క్యాన్సర్ తదితర వ్యాధుల అవగాహన సదస్సు :

**కొడంగల్ ఆగస్టు 6 ప్రజా జ్యోతి న్యూస్** :గురువారం కొడంగల్ మండలము పెద్ద నందిగామ గ్రామ పంచాయతీ కార్యాలయంలో, గ్రామ సర్పంచ్ చెన్ బాస్ కూమార్ ఆధ్వర్యంలో , ఇండియా కాన్సర్ ఆర్గనైజషర్,ప్రోగ్రామ్ గురుంచి ప్రజలకు అవగాహనా కల్పించడం జరిగిందని తెలిపారు. అదేవిదంగా ఇండియా కాన్సర్ ఆర్గనైజషన్ భగీరత్ రెడ్డి , అంగద్రాయిచూర్ పిహెచ్సి డాక్టర్ బుశ్రా మేడం ప్రభుత్వ ఆదేశాల మేరకు బీపీ, షుగర్, రొమ్ము కాన్సర్, నోటి కాన్సర్, గర్భషాయం కాన్సర్ గురుంచి గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామంలోని ప్రతి ఇంటింకి స్వచ్ఛదంగా వెళ్లి కుటుంబంలోని 30 నుండి 70 సంవత్సరాల గల వయసుగాలవారికి ఉచితంగా పరీక్షలు ఫ్రీ స్కానింగ్ చెకప్ చేయడం జరుగుతుందని , గ్రామంలోని ప్రతి ఒక్కరు డాక్టర్స్ కి సహకరించవలిసిందిగా కోరారు . ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి డేవిడ్ ,ఉప సర్పంచ్, వార్డ్ మెంబెర్స్, ఆశ వర్కర్లు, మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగిందని గ్రామ సర్పంచ్ చన్ బస్ కుమార్ తెలిపారు.



# గ్రామ అభివృద్ధికి సర్పంచులే కీలకం

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్




**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 6( ప్రజా జ్యోతి):** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత సర్పంచులదేనని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం వికారాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారం తో సమావేశాలకు హాజరై సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ఫోన్ కాల్స్‌కు స్పందిస్తూ, సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలకు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రతి మండలంలో పబ్లిక్ స్కూల్స్ అభివృద్ధి, విద్యార్థులకు ఉచిత భోజనం, రవాణా సౌకర్యం కల్పించే చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గ్రామాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి భూగర్భ జలాలను పెంచాలని, ప్రతి గ్రామానికి కోటి రూపాయల నిధులతో రోడ్ల అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు జరుగుతున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ, సర్పంచులు ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహనతో గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ, గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను నియంత్రించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సర్పంచులు, పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకులాల్లో కలెక్టర్ దీపక్ తివారి ఆకస్మిక తనిఖీ

వసతి భోజనంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 6( ప్రజా జ్యోతి):** జిల్లాలోని కొత్తగడి టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ బాలికల గురుకుల పాఠశాలలో నెలకొన్న లోపాలపై జిల్లా కలెక్టర్ దీపక్ తివారి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి అధికారుల తీరుపై ప్రశ్నించారు. గురుకుల పాఠశాలలు, కళాశాలలపై పెరుగుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఈ సడన్ తనిఖీ చేపట్టారు. విద్యార్థినులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, టీసీలు తీసుకునే పరిస్థితులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ డ్రాపౌట్లు, హాజరు, ప్రవేశాలపై పూర్తి వివరాలు ఇవ్వాలని అధికారులను గట్టిగా ఆదేశించారు. రిజిస్టర్‌లను పరిశీలించి, విద్య, వసతి, భోజనంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. పాఠశాలలో ఆహార నాణ్యత, తాగునీరు, పారిశుద్ధ్యం, హాస్టల్, కిచెన్, స్టోర్‌రూమ్, తరగతి గదులను సవివరంగా తనిఖీ చేసి లోపాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థినులకు సురక్షిత, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఇంటర్ విద్యార్థులకు స్వయంగా లెక్కలు బోధించి వారి అభ్యాసంపై ఆరా తీశారు. ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టుర్, ప్రిన్సిపాల్ సాయిలత, ఎస్సీ వెల్ఫేర్ అధికారి జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయాలు ప్రతి ఒక్కరూ ఆచరించాలి

కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 6( ప్రజా జ్యోతి):** తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూర్ కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ప్రావీణ్యం కలిగిన జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. తెలంగాణ ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. జయశంకర్ కలలుగన్న తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ తూచ తప్పకుండా పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో స్వర్ణలత, బీసీ అభివృద్ధి అధికారి మాధవ రెడ్డి, జయపాల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితర జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యాలాల అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు



**యాలాల, ఆగస్టు 6:** యాలాల మండల కేంద్రంలోని సెంటర్-3 అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంతో పాటు చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సీహెచ్. శివయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాణి, ఉపసర్పంచ్ మల్కిరెడ్డి శోభారాజు రెడ్డి, గ్రామ కమిటీ కార్యదర్శి హైమద్, అంగన్‌వాడీ టీచర్లు యు. భాగ్యలక్ష్మి, ఎన్. మణిమల హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొని తల్లిపాల వల్ల శిశువులకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో చిన్నారులకు యూనిఫాంలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలే విద్యకు బంగారు బాట..

విద్యార్థులకు బూట్లు, యూనిఫాంల పంపిణీ



మోమిన్‌పేట్. ఆగస్టు 6 (ప్రజా జ్యోతి) మోమిన్‌పేట్ మండలంలోని దుర్గంచెరువు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం సర్పంచ్ లావణ్య మోహన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం అందించిన బూట్లు, యూనిఫాంలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావణ్య మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల వైపు కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించి ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లాల్ మహమ్మద్, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, మహిళా అధ్యక్షురాలు యాదమ్మ, నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భూమి వివాదం కేసులో వ్యక్తికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్

**మోమిన్‌పేట్. ఆగస్టు 6 (ప్రజాజ్యోతి)** మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన భూమి వివాదం, బెదిరింపుల కేసులో బూర్గుపల్లి గ్రామానికి చెందిన మేకల శ్రీనివాస్‌ను పోలీసులు గురువారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. పోలీసుల వివరాల ప్రకారం, జూలై 27న మేకల శ్రీనివాస్, మేకల నగేష్, మేకల శోభారాణి కలిసి మంతెన కృష్ణంరాజు భూమిలోకి అక్రమంగా ప్రవేశించి, సాగు చేయకుండా అడ్డుకోవడంతో పాటు బెదిరించినట్లు ఫిర్యాదు నమోదైంది. ఇదే భూమి వివాదానికి సంబంధించి గతంలో కూడా వీరిపై పలు కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. అరెస్టు చేసిన మేకల శ్రీనివాస్‌ను వికారాబాద్ అదనపు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా, కోర్టు ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. అనంతరం ఆయనను జిల్లా కారాగారానికి తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

# జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తా...

పరిగి నియోజకవర్గ అధ్యక్షులు వి. శ్రీనివాసరావు

టియుడబ్ల్యూజే హెచ్ 143 పరిగి నియోజకవర్గ నూతన కమిటీ నియామకం



**పరిగి, ఆగష్టు 06 (ప్రజాజ్యోతి):** జర్నలిస్టుల హక్కులు సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 సంఘం పరిగి నియోజకవర్గ అధ్యక్షులు వి శ్రీనివాసరావు అన్నారు. గురువారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్143 రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా కన్వీనర్ రవీందర్ రాష్ట్ర నాయకుడు ఆసిఫ్ కో కన్వీనర్ కొత్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన కమిటీ నియామకం చేపట్టి నియామక పత్రం అందజేశారు. పరిగి నియోజకవర్గ అధ్యక్షులుగా వి. శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, రాము, ప్రధాన కార్యదర్శిగా సీమ ఆనంద్, కార్యదర్శులుగా ముక్తార్, దుర్గాప్రసాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా హనుమంత్ రెడ్డి, బంగ్లా వెంకటయ్య గౌడ్, కోశాధికారిగా సోమలింగం, కార్యవర్గ సభ్యులుగా నర్సింలు, విష్ణువర్ధన్ రెడ్డి, ఆంజనేయులు శ్రీశైలం, కైసర్, వాజిద్ నియమితులయ్యారు. అనంతరం నూతన అధ్యక్షులు మాట్లాడుతూ.... రాష్ట్ర కమిటీ మార్గదర్శకాలు పాటిస్తూ యూనియన్ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తామని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సభ్యత్వ విస్తరణ, యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. నేటి కాలంలో జర్నలిజంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురవుతున్నాయని అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను జిల్లా, రాష్ట్ర నాయకత్వం సహకారంతో పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో వికారాబాద్ జిల్లా కో కన్వీనర్లు.. రాజు, జావిద్ ఆనంద్ లు పాల్గొన్నారు.

# జయశంకర్ సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు



**పరిగి, ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు భావజాల పునాదులు వేసి ప్రజా ఉద్యమం ద్వారా రాష్ట్ర ఆవిర్భావానికి కీలకంగా కృషి చేసిన ప్రొఫెసర్ కె. జయశంకర్ జయంతి సందర్భంగా పరిగిలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కె. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ పోరాటానికి ఆయన మార్గదర్శకుడిగా నిలిచారని నాయకులు అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు ముకుంద నాగేశ్వర్ పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. విశ్వకర్మ సంఘం సభ్యులు, బీజేపీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ కాలనీలో లో వోల్టేజ్ సమస్యలను పరిశీలించిన కౌన్సిలర్ హాబీబునిస అయ్యుబ్

శాశ్వత పరిష్కారానికి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి



**పరిగి, ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):**పరిగి మున్సిపాలిటీ 8వ వార్డు పరిధిలోని శ్రీనివాస్ కాలనీలో నెలకొన్న లో వోల్టేజ్ సమస్యపై 8వ వార్డు కౌన్సిలర్ హబీబునిస అయ్యుబ్ స్పందించారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు గురువారం విద్యుత్ శాఖ ఏఈ తో కలిసి సంబంధిత ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను కౌన్సిలర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కోరినట్లు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సౌకర్యాలు అందేలా ప్రతి సమస్యను బాధ్యతగా తీసుకుని పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని, ప్రజా సేవే తమ ధ్యేయమని కౌన్సిలర్ హబీబునిస అయ్యుబ్ అన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అధికారులు

తెలంగాణ సాధనలో జయశంకర్ సేవలు చిరస్మరణీయం తహశీల్దార్ సాహిదావేగం



**బషీరాబాద్, ఆగస్టు 6, ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సాహిదా బేగం ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సాహిదా బేగం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన సిద్ధాంతకర్తగా, మార్గదర్శిగా నిలిచి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపతహశీల్దార్ రుక్సనాబేగం,ఆర్ఐసుధారాణి, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది రికార్డ్ అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్ నర్సమ్మ, గోవింద్, కృష్ణ,సర్వేరు ప్రభాకర్ ,జిపిఓలు బుగ్గయ్య, అశోక్, ధరణి ఆపరేటర్ అనురాధ, రాజు, రెవెన్యూ సిబ్బంది ఉద్యోగులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు.

# ఘనంగా ప్రొపెసర్ జయశంకర్ జయంతి వేడుకలు





**దోమ ఆగస్టు 06 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ప్రొపెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆనంద్ కుమార్,జిల్లా ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్,దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాంతు కుమార్ లు మాట్లాడుతూ...ప్రొపెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర సాధనకై తొలిదశ,మలిదశ ఉద్యమంలో మార్గనిర్దేశకుడిగా ఉండి తెలంగాణా రాష్ట్ర సాధనలో ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. నేటి తరం ఆయన ఆశయాలను స్ఫూర్తి గా తీసుకుని తెలంగాణా అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఆనంద్ కుమార్,జిల్లా ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్,దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాంతు కుమార్ మరియు పంచాయితీ సెక్రెటరీ రవీందర్ రెడ్డి,పంచాయితీ సిబ్బంది,వార్డు మెంబర్స్ మరియు మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు చిరస్మరణీయం.

**వనపర్తి :** వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు.తెలంగాణ సిద్ధాంతకర్త, మేధావి, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వనపర్తి క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధు గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కదిరే రాములు ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడిగా, తన జీవితమంతా తెలంగాణ కోసం అంకితం చేసిన మహోన్నత వ్యక్తిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు.తెలంగాణకు జరిగిన అన్యాయాలను శాస్త్రీయ ఆధారాలతో దేశం ముందు వివరించి, ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని బలంగా వినిపించిన గొప్ప మేధావి జయశంకర్ అని కొనియాడారు.

# ఎయిర్ పోర్ట్ ఎఫెక్ట్...

# ఆ 30 గ్రామాలకు కనెక్టివిటీ కట్



**అదిలాబాద్ :** ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం భూసేకరణలో అనుకుంట ప్రధాన రహదారి కూడా చేరనుండటంతో 30 గ్రామాలకు కనెక్టివిటీ లేకుండా పోతుంది. దీంతో ప్రత్యామ్నాయంగా కచికంటి మీదుగా కొత్త బైపాస్ నిర్మించనున్నారు. 66 అడుగుల వెడల్పుతో రూపొందనున్న ఈ రహదారి కోసం ప్రభుత్వం రూ.35 కోట్లు కేటాయించింది. బంగారుగూడ, కచికంటి మీదుగా జిల్లా కేంద్రానికి సులభంగా చేరుకునేలా ఈ మార్గాన్ని అభివృద్ధి చేయనున్నారు. విమానాశ్రయ నిర్మాణం కారణంగా రాకపోక లకు అంతరాయం కలగకుండా చర్యలు చేపడుతున్నారు. ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత విమానాశ్రయ నిర్మాణంతో జిల్లాలో రహదారి వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. విమానాశ్రయం కోసం చేపట్టనున్న భూసేకరణలో ప్రస్తుతం వేలాది మంది వినియోగిస్తున్న అనుకుంట ప్రధాన రహదారి కూడా చేరనుండటంతో అధికారులు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటుపై దృష్టి సారించారు. దాదాపు 30 గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా కొత్త బైపాస్ రహదారిని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం ఆదిలాబాద్ పట్టణం నుంచి ఆదిలాబాద్ గ్రామీణ మండలంలోని కచికంటి గ్రామానికి వెళ్లేందుకు శ్రీరాంకాలనీ, కుమ్మరివాడ, విమానాశ్రయ స్థలానికి ఆనుకుని ఉన్న ప్రాంతం, ఇందిరమ్మ కాలనీ మీదుగా ప్రయాణిస్తున్నారు. విమానాశ్రయ నిర్మాణంతో ఈ మార్గం మూసివేయబడే అవకాశం ఉండటంతో కచికంటి నుంచి బంగారుగూడ ప్రధాన రహదారిని అనుసంధానించే కొత్త రహదారిని నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకోసం కచికంటి గ్రామ సమీపంలో కొత్త బైపాస్ నిర్మించి, అక్కడ అవసరమైన భూసేకరణ చేపట్టనున్నారుకొత్త రహదారిని 66 అడుగుల వెడల్పుతో అభివృద్ధి చేయనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ మార్గం ద్వారా బంగారుగూడ, కచికంటి మీదుగా ఆదిలాబాద్ పట్టణానికి సులభంగా చేరుకునే అవకాశం కలుగుతుంది. దీంతో విమానాశ్రయ నిర్మాణం వల్ల కలిగే రవాణా ఇబ్బందులు తగ్గడంతో పాటు భవిష్యత్ ట్రాఫిక్ అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకుని ఈ రహదారిని రూపొందిస్తున్నారు. ఆదిలాబాద్ మండలంలోని యాపల్‌గూడ, రాముల్‌గూడ, కొత్తగూడ, యశ్వంత్‌గూడ, మత్తడిగూడ, బూర్నూర్, అడ్డగుట్ట, శివఘాట్, కుంభఝరి, టాక్లీ గ్రామాలతో పాటు సాత్నాల మండలంలోని రామాయి, జాముల్‌ధరి, న్యూరాంపూర్, సాత్నాల, సుందరగిరి, మాంగూర్ల, కాన్పమేడిగూడ, మేడిగూడ, జామ్ని, మారుగూడ, తోయగూడ, సైద్‌పూర్, సహేజ్, సాంగ్వి, జామ్డ గ్రామాల ప్రజలు నిత్యం ఈ దారినే వినియోగిస్తున్నారు. అదేవిధంగా గాదిగూడ మండలంలోని పరస్వాడ, లోకారి, గాదిగూడ గ్రామాల ప్రజలు కూడా జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి ఈ మార్గంపైనే ఆధారపడుతున్నారు.ఇవే కాకుండా ఆదిలాబాద్ అర్బన్ పరిధిలోని బంగారుగూడ, అనుకుంట గ్రామాల ప్రజలకు కూడా ఇదే ప్రధాన రహదారి. నార్నూర్, గాదిగూడ మండలాల్లోని మరికొన్ని గ్రామాల వాసులు కూడా ఆదిలాబాద్‌కు రావడానికి ఈ దారినే ఎక్కువగా ఉపయోగిస్తుండటంతో రోజూ ఆటోలు, ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు, ద్విచక్ర వాహనాలతో ఈ మార్గం రద్దీగా ఉంటుంది. విమానాశ్రయ నిర్మాణంలో భాగంగా అనుకుంట ప్రాంతం చుట్టూ ఉన్న వ్యవసాయ భూములను ప్రభుత్వం సేకరించనుంది. దీంతో ఖానాపూర్ సమీపంలోని అనుకుంట మలుపు నుంచి అనుకుంట గ్రామం వరకు ఉన్న ప్రస్తుత రహదారి విమానాశ్రయ పరిధిలోకి వెళ్లనుంది. ఈ నేపథ్యంలో ప్రజలకు ప్రత్యామ్నాయ రాకపోకలు కల్పించేందుకు కొత్త రహదారి నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రాధాన్యంగా తీసుకుంది.

# సింగరేణికి ఒడిశా నైనీ బొగ్గు



**మంచిర్యాల :** సింగరేణి కొల్లరీస్ కంపెనీ లిమిటెడ్ చరిత్రలో మరో మైలురాయిని నమోదు చేసుకుంది. ఒడిశాలో నైనీ బొగ్గు బ్లాక్ నుంచి బయలుదేరిన తొలి బొగ్గు రైల్వే రేక్ మంచిర్యాల జిల్లా జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం (ూఖఖ) కి విజయవంతంగా చేరుకుంది. ఇది తెలంగాణ రాష్ట్ర భద్రతలో చరిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. ఈ తొలి రేక్ లో 59 బాక్స్ వ్యాగన్లు ఉన్నాయి. వీటిలో సుమారు 4 వేలు టన్నుల అత్యుత్తమ జీ-10 గ్రేడ్ బొగ్గు ఉంది. ఒడిశా నుంచి 1131 కిలోమీటర్ల దూరం ప్రయాణించి జైపూర్ ూఖఖకి చేరుకుంది. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ, ఎం.తిరుమల రావు రేక్ కు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అన్ లోడింగ్ ప్రక్రియ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ూఖఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జనరల్ మేనేజర్, గుర్తింపు పొందిన , ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులు, అధికార సంఘ ప్రతినిధులు , ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టం సందర్భంగా సింగరేణి యాజమాన్యానికి అధికారులకు, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు.సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కోసం కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్ నుంచి తొలి రైల్ రేక్ రావడం మనందరకీ గర్వకారణం అన్నారు మల్లు భట్టి విక్రమార్క. సింగరేణి చరిత్రలో ఇది చారిత్రక ఘట్టం అన్నారు. తెలంగాణ విద్యుత్ అవసరాలు తీర్చడంలో, రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి పాత్ర ఎనలేనిది అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం సింగరేణిని మరింత బలోపేతం చేస్తూ, ప్రపంచ స్థాయి సంస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. నైనీ బొగ్గు బ్లాక్ ను 2015లో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ సింగరేణికి కేటాయించింది. దాదాపు తొమ్మిదేళ్లు నిలిచిపోయిన ఈ ప్రాజెక్టును ప్రస్తుత ప్రభుత్వం వేగవంతం చేసింది. 2025 ఏప్రిల్ 16న నైనీ గనిలో బొగ్గు ఉత్పత్తి అధికారికంగా ప్రారంభమైంది. ఈ బ్లాక్ లో 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఏడాదికి కోటి టన్నుల ఉత్పత్తి సామర్థ్యం, 36ఏళ్ల గని జీవితకాలం ఉంది. నాణ్యమైన జీ 10 గ్రేడ్ బొగ్గు ూఖఖకి నిరంతర సరఫరా అందించడంలో రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తికి దీర్ఘకాలిక స్థిరత్వం లభించనుంది. సింగరేణి అధికారులు ఈ విజయాన్ని సంస్థ విస్తరణలో కొత్త అధ్యాయంగా అభివర్ణించారు. ఇతర రాష్ట్రాల్లో మైనింగ్ కార్యకలాపాలు ప్రారంభించడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎదరగడానికి ఇది మొదటి అడుగు అని పేర్కొన్నారు. నైనీ బొగ్గు సరఫరాతో ూఖఖ ఇందన భద్రత పెరగడమే కాకుండా, రాష్ట్ర విద్యుత్ రంగం మరింత బలపడనుంది. ఈ చారిత్రక ఘట్టం సింగరేణి ఉద్యోగులు, కార్మికుల కృషికి నిదర్శనం. తెలంగాణ ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం సమన్వయంతో మరిన్ని అభివృద్ధి పథకాలు ముందుకు సాగనున్నాయని అన్నారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు.

# ప్రొఫెసర్‌కు ఘనంగా నివాళి

**హైదరాబాద్ :** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా నివాళి కార్యక్రమాలు జరిగాయి. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. పలుచోట్ల ప్రజాప్రతినిధులు, అధికారులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ప్రత్యేక తెలంగాణ కోసం జయశంకర్ జీవితాంతం నిరంతరం శ్రమించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ ప్రజలు ఆయన సేవలను ఎప్పటికీ మరువరని చెప్పారు. ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని గణాంకాలతో దేశం ముందు ఉంచి, ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ ఉద్యమాన్ని సజీవంగా నిలిపారని కొనియాడారు. ఆయన చూపిన మార్గం, ఉద్యమానికి అందించిన స్ఫూర్తి చిరస్మరణీయమని పేర్కొన్నారు. జయశంకర్ ఆశయాల సాధనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా జయశంకర్‌కు ఘన నివాళి అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనే ఆయన జీవిత లక్ష్యమని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్‌కు జయశంకర్ గురువుతో సమానమని చెప్పారు. తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లో విస్తరింపజేసి ఉద్యమానికి బలమైన దిశ చూపిన మహనీయుడిగా అభివర్ణించారు. ఆయన సేవలకు గుర్తింపుగా భూపాలపల్లి జిల్లాకు, వ్యవసాయ కళాశాలకు జయశంకర్ పేరు పెట్టామని గుర్తు చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేతలు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి నివాళు లర్పించారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కూడా జయశంకర్‌ను స్మరించారు. తెలంగాణ కోసం ఆయన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు.మరోవైపు కవిత నాయకత్వంలోని తెలంగాణ రక్షణ సేన హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో బహిరంగ సభ నిర్వహిస్తోంది. జయశంకర్‌కు నివాళి అర్పించడంతో పాటు సామాజిక న్యాయం అమలు చేయాలని డిమాండ్ చేయనుంది. సిద్దిపేటలో ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఆయ న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభు త్వం, సీఎం రేవంత్ రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సిద్దిపేట ప్రాంతంతో జయశంకర్ కు ప్రత్యేక అనుబంధం ఉండేదని గుర్తుచేసుకున్న ఆయన... కేసీఆర్ పోరాటం, జయ శంకర్ సార్ ఆరాటం వల్లే తెలంగాణ కల సాకారమైందని వ్యాఖ్యా నించారు. నాడు ఉద్యమంలో ఏనాడూ పాల్గొనని వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారని... రేవంత్ ఒక్క సారి కూడా 'జై తెలంగాణ' అని అనలేదని విమర్శిం చారు. గోదావరి నదీ జలాల హక్కుల పరిరక్షణలో కాంగ్రెస్ సర్కార్ ఘోరంగా విఫలమైందని హరీశ్ రావు ఆరోపించారు. కేసీఆర్ హయాంలో 380 టీఎంసీల నీటిని హక్కుగా సాధిస్తే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో ఒక్క ప్రాజెక్టుకూ అనుమతి తీసుకురాకపోగా సాధించుకున్న అనుమతులను కూడా రద్దు చేసేలా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అజెండా రూపొందుతోందని మండిపడ్డారు. దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా అనుమతులు వచ్చిన ప్రాజెక్టులను పునః సమీక్షించి రద్దు చేయాలనే అంశం అజెండాలోకి రావడం

## ప్రజా యుద్ధ నౌక గద్దర్‌కు ఘన నివాళి

చౌడాపూర్ మండల కేంద్రంలో గద్దర్ వర్ధంతి ఘనంగా నిర్వహింపు

వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బి.వెంకటే



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి)** ఆగస్టు 06 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో ప్రజా యుద్ధ నౌక,ప్రజా కవి గద్దర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గద్దర్ యావత్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడని కొనియాడారు.తెలంగాణ ఉద్యమ సమయంలో పల్లె పల్లె తిరుగుతూ తన ఆట పాటలతో ప్రజల్లో చైతన్యం నింపి,ఉద్యమానికి ఊపిరిగా నిలిచారని పేర్కొన్నారు.సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన గొప్ప ప్రజా గాయకుడు,ఉద్యమ కారుడిగా గద్దర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ సోమలింగం,వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బి.వెంకటేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బి.రాము,మధుచారి,మొగులయ్య,గోపాల్,మహేష్,పరిగి చెందు,మహేష్,శ్రీనివాస్,భరత్ కుమార్,దయానంద్ తదితరులు పాల్గొని గద్దర్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## తెలంగాణ ఆత్మకు ప్రాణం పోసిన మహనీయుడు జయశంకర్ సార్

యువత ఆయన మార్గంలో నడవాలి

సర్పంచ్ సుద్దగళ్ళ సంగీత



**వికారాబాద్, ఆగస్టు 06 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి బాటలు వేసిన మహనీయుడు, ఉద్యమానికి ప్రాణం పోసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ జీవితమంతా తెలంగాణకే అంకితమైందని గొట్టిముక్కల సర్పంచ్ సుద్దగళ్ల సంగీతాలింగమయ్య పేర్కొన్నారు. వికారాబాద్ మండలం గొట్టిముక్కల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ మాట్లాడుతూ, 1969 తెలంగాణ ఉద్యమం నుంచి ముల్కీ, "గో బ్యాక్" వంటి ఉద్యమాల వరకు జయశంకర్ సార్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను దేశానికి చాటి చెప్పేందుకు పలు గ్రంథాలు రచించి ప్రజల్లో చైతన్యం నింపారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావాలని కలగన్న ఆయన, ఆ స్వప్నం సాకారం కావడం చూడకముందే 2011లో కన్నుమూశారని విచారం వ్యక్తం చేశారు. నేటి యువత జయశంకర్ సార్ ఆశయాలను ఆచరిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మైసా గోపాల్, మాజీ ఎంపీటీసీ చాకలి గోపాల్, గ్రామస్తులు శ్రీనివాస్, నర్సింహులు, శివ, మైసా నరేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సమీక్ష సమావేశం.




**దౌల్తాబాద్ ఆగస్టు, 06(ప్రజాజ్యోతి):**దౌల్తాబాద్ మండల కేంద్రంలో రైతు వేదికలో ఇవాళ అధికారులకు సర్పంచ్ లకు పంచాయతీ కార్యదర్శులకు మండల స్పెషల్ అధికారి సురేష్ బాబు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రతి శాఖల నుండి ప్రతి ఒక్కరూ కలసి కట్టుగా పని చేయాలని అభివృద్ధి కి సహకరించాలని, సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, పలు ప్రభుత్వ శాఖల అధికారులు ఆయా గ్రామాల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు

## కేసీఆర్ నివాసంలో కీలక భేటీ

ప్రకాశ్ అంబేద్కర్‌కు మెతుకు ఆనంద్ ప్రత్యేక పరిచయం



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 06(ప్రజా జ్యోతి):** హైదరాబాద్ నందినగర్‌లోని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నివాసంలో జరిగిన కీలక సమావేశం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ సమావేశానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ , వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ని శ్రీ ప్రకాశ్ అంబేద్కర్ కి ప్రత్యేకంగా పరిచయం చేశారు. అనంతరం ముగ్గురు నేతలు సమావేశంలో పాల్గొని వివిధ అంశాలపై చర్చించినట్లు సమాచారం.